జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 21 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 64 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:40 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

**ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ**

**సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ,మే20(ప్రజాజ్యోతి): వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని

మిగతా1 2లో..

## గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

**ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో

మిగతా 2లో..

## కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**హుటాహుటిని కేసీఆర్‌ను కలిసిన హరీష్‌రావు**

**కుట్రపూరితంగా నోటీసులు: కవిత**

గజ్వేల్,మే20(ప్రజాజ్యోతి): కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కలిసారు సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు

మిగతా 12లో..

## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

**బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుట్రరాజకీయయం**

**బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కూలడానికి కారణమేవరో తేల్చడానికి ఇంత ఆలస్యమెందుకని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను నీరు గార్చేందుకు ప్రయత్నం జరుగుతోందని అన్నారు. విద్యుత్తు కొనుగోళ్ల

మిగతా 12లో..

# విచారణకు రండి

## కాళేశ్వరం కమిషన్ దూకుడు

- విచారణలో మరింత వేగం
- కేసీఆర్, తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
- 6న హరీష్‌రావు, 9న ఈటల హాజరుకు నోటీస్లు



హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం

మిగతా 12లో..

## కాళేశ్వరంలో అవినీతి వెలికితీసే పనిలో కమిషన్

- కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరుకావాలి
- ఈటల బిజెపిలో బీఆర్ఎస్ కోవర్ట్
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు




హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు.తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంలో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు.

మిగతా 12లో..

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే
- కొత్తగా 6వేల మంది సర్వేయర్ల నియామకం
- భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

పెద్దపల్లి,మే20(ప్రజాజ్యోతి): భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం

మిగతా 12లో..




## సీఎం రేవంత్‌తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.



## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

**చిక్కుకు పోయిన వందలాదిమంది యాత్రికులు**

డెహ్రాడూన్,మే20(ప్రజాజ్యోతి): ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్ మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగి పడడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితోపాటు- స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటు- లోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయ చర్యలు ప్రారంభించింది.

మిగతా 12లో..

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

**హార్డ్‌డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం ఎలాంటి ఫైళ్లు మాయంకాలేదని పోలసుల గుర్తింపు**

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో

మిగతా 12లో..

## తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా?

**మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్దరించాలి**

**పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి**

**సీఎం రేవంత్‌కు హరీష్‌రావు బహిరంగ లేఖ**



హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను

మిగతా 2లో..

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై విచారణ ముమ్మరం

## లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

## పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా

న్యూఢిల్లీ,మే20(ప్రజాజ్యోతి): హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-క్రై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర

మిగతా 2లో..

# సంపాదకీయం

## ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది. రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు. గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి- మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్‌ఎస్‌ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు- పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్‌ఎస్‌ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023-24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు-బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి పక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

## గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

పాటు-, ఆరుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ నిర్ణయం నేపథ్యంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలపై స్పష్టతనిచ్చారు. ఈ విచారణ కమిటీకి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ వంటి కీలక పదవులలో ఉన్న అధికారులను నియమించారు. ఈ కమిటీ బాధ్యత, గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదం జరిగిన కారణాలు, ఘటన అనంతరం తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయడం. కేవలం కారణాలపై నివేదిక తయారు చేయడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు చేయాలి వంటి విషయాలపై కమిటీ- స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించనుంది. ఘటనపై నివేదిక అందిన అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వదని ఆయన స్పష్టం చేశారు.

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై విచారణ ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి.

# తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా?

మొదటిపేజీ తరువాయి..

నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్‌ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు.ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం.35/2025
సంఖ్య. ఙ2/1722/2024 తేది: 05-05-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.4.37 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-64 (MJR-2/MIR-1R) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.4.37 గుం భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-64 (MJR-2/MIR-1R) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:తర్నికల్ మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర.స. | సర్వే నెం./ ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ అరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 707 | పట్టా | మెట్ట | 1.39 | ఉద్దాల శంకర్‌రావు తండ్రి హనుమంతురావు (1.00) పర్వతరావు తండ్రి చంద్రా రావు (0.39) కొత్త కిషన్ కుమార్ రావు తండ్రి నిరంజన్ ఉద్దాల శ్రీలత తండ్రి పర్వతరావు దేవసేనమ్మ భర్త పర్వతారావు ఉద్దాల శ్రీదేవి భర్త కిషన్ కుమార్ రావు కాయితి ఐంటిక భర్త రమేష్ ఉద్దాల ఆర్తిక భర్త వెంకటేశ్వర్‌రావు మేరెడ్డి శ్రీపాల్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి రంటపు హరిక భర్త శ్రీనివాసరావు [illegible] | 766 | 705 | 695 | 708 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 708 | పట్టా | మెట్ట | 0.33 | [illegible] | 763 | 713 | 707 | 709 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 709 | పట్టా | మెట్ట | 0.80 | [illegible] | 763 | 712 | 708 | 710 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 719 | పట్టా | మెట్ట | 0.37 | [illegible] | 762 | 712 | 709 | 711 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 711 | పట్టా | మెట్ట | 0.15 | [illegible] | 753 | 721 | 710 | 735 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 753 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] రాసమల్ల బాలకిష్టయ్య తండ్రి హుస్సేన్ జాజాల జంగమ్మ భర్త అంజయ్య | 754 | 711 | 762 | 736 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | ఎ.4.37గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరుకూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.123/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రాఆర్డినరి
పబ్లిషడ్ అథారిటీ

సంఖ్య: ఙ2/1560/2024 తేది:06.05.2025
గెజిట్ నెం.40/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలములోని కమలాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ॥ 51.32 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎస్ఆర్‌ఎస్‌ఆర్ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు, నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥ 51.32 గుంటలు భూమి ఎస్ఆర్ ఎస్‌ఆర్ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామం: కమలాపూర్ మండలం: చారకొండ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ అరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎకరాలు గుంటలు) | పట్టాదారు పేరు | అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | విస్తీర్ణం (ఎకరాలు.గుంటలు) | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | బోర్ బావి | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 1 | 11 | దేవాదాయ భూమి | మెట్ట | 8.13 | శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానము సిర్సనగండ్ల | కేతావత్ చంద్రు తండ్రి దాస్యు | 2.00 | | | | | లేవు | లేవు | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | | శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానము సిర్సనగండ్ల | ఇస్లావత్ శంకర్ తండ్రి రాంసింగ్ | 1.00 | | | | | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 8.13 | | | | | | | | | | |
| 2 | 12 | దేవాదాయ భూమి | మెట్ట | 1.11 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 1.11 | | | | | | | | | | |
| 3 | 16 | దేవాదాయ భూమి | మెట్ట | 7.37 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 7.37 | | | | | | | | | | |
| 4 | 16 | దేవాదాయ భూమి | మెట్ట | 2.09 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 2.09 | | | | | | | | | | |
| 5 | 20 | దేవాదాయ భూమి | మెట్ట | 6.09 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానము సిర్సనగండ్ల | కేతావత్ హరి తండ్రి నిరంజన్ | 0.24 | | | | | లేవు | లేవు | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | | | విస్తీర్ణం | 6.09 | | | | | | | | | | |
| 6 | 21 | దేవాదాయ భూమి | మెట్ట | 0.01 | [illegible] | [illegible] | 0.01 | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 0.01 | | | | | | | | | | |
| 7 | 22 | దేవాదాయ భూమి | మెట్ట | 6.18 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 6.18 | | | | | | | | | | |
| 8 | 23 | దేవాదాయ భూమి | మెట్ట | 5.32 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 5.32 | | | | | | | | | | |
| 9 | 26 | దేవాదాయ భూమి | మెట్ట | 6.14 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 6.14 | | | | | | | | | | |
| 10 | 27 | దేవాదాయ భూమి | మెట్ట | 7.08 | [illegible] | [illegible] | [illegible] | | | | | | | | | | |
| | | | | | | విస్తీర్ణం | 7.08 | | | | | | | | | | |
| | మొత్తము విస్తీర్ణం | | | 51.32 | | | 51.32 | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి కార్యాలయము, కల్వకుర్తి నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటు లో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి & భూసేకరణ అధికారి, డీఎల్ఐఎస్, కల్వకుర్తి
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.No.115/LA/PP/Advt/Pub/2025-26

## సుభాష్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో

# ఉచిత వైద్య శిబిరాలు ఉచిత మందుల పంపిణీ

### పెంబి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్



**ఖానాపూర్ మే 20 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ సుభాష్ నగర్ కాలనీలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పెంబి ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి డి శివకుమార్ తెలిపారు. ఖానాపూర్ అధ్యక్షులు షేక్ అఖిల్ జనరల్ సెక్రెటరీ అప్సర్ ఖాన్లు జిల్లా కలెక్టర్ కి సోమవారం గ్రీవెన్స్‌లో ఎండల తీవ్రత గురించి వడదెబ్బల గురించి ఎండలతో జ్వరాలు ఖానాపూర్ పట్టణంలోని దూర ప్రాంతాలు కాబట్టి హాస్పిటల్కు వెళ్లడం లో ఇబ్బంది కలుగుతున్నందున మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్‌ని కోరారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ ఆదేశించగా, మంగళవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పెంబి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ఈరోజు సుభాష్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించారు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో దాదాపు 400 వరకు ఇండ్లు ఉండగా దాదాపు 1800 జనాభా లో 86 మంది ఓపికి హాజరైనారు. 86 మందికి ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ 4 జర బాధితులను గుర్తించి రక్తనామాలు తీసి ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగిందని అలాగే సుభాష్ నగర్ కాలనీలో దాదాపు 550 ఇండ్లు ఉండగా 2600 జనాభాపరిధిలో 65 మంది ఓపి వచ్చినది. దానిలో 65 ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేసి పలువురు జర బాధితులను గుర్తించి ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగినదని హెచ్ ఇ ఓ తూప్రాన్ వేణుగోపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ టి రాజు, హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు సి రాజేశ్వర్, ఎస్ నారాయణ, బి నారాయణ ఏఎన్ఎంలు యోత్సేన, పార్వతి, చంద్రకళ, రజిత పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి ఆదేశాల వల్ల తమ కాలనీలోనే ఉచిత వైద్యం చికిత్సలు జరపడం పట్ల సుభాష్ నగర్ డబుల్ బెడ్ రూమ్ వాసులు వైద్య శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.



## పల్లెలో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాపియా

- పల్లె ప్రజలకు కంటి నిండా నిద్రా కరువు
- ట్రాక్టర్ల శబ్దాలకు ఉల్లికి పడుతున్న చిన్న పిల్లలు
- వాహనాల అతి వేగంతో పల్లె ప్రజల ఆందోళన



**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 20 ప్రజాజ్యోతి :** కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడి గ్రామంలో యతాచగా కొనసగిన మట్టి మాపియా జేసిబిలతో రాత్రి పగలు తేడాలేకుండా మట్టి మాపియా దీనిపై రెవన్యూ తహసీల్దార్‌ని ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక వివరణ కోరగా మాకు ఇలాంటి సమాచారం అందించకుండా నిర్వహిస్తున్న మట్టి మాఫియాపై తక్షణమే చర్యలు చేపడతామని మట్టి మాఫియా జరిగిన చోట విచారణ చేపట్టి చట్టపర చర్యలు తీసుకుంటామన్నారు.

## ఖానాపూర్ నుండి ఉదయం మెట్టుపల్లి మీదుగా హైదరాబాదుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం



**ఖానాపూర్ మే 20(ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా మెట్పల్లి డిపో కు చెందిన బస్సు సర్వీస్ ప్రతిరోజు ఉదయం 5:15 నిమిషాలకు ఖానాపూర్ నుండి మెట్పల్లి మీదుగా ఆర్టిసి బస్సు సౌకర్యం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ బస్సును ఖానాపూర్ పట్టణవాసులు వినియోగించుకోవాలి. వివిధ సందర్భాలలో నిర్మల్ ఆర్టీసీడిపో మేనేజర్‌ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా స్పందించక పోవడం తో ఇటీవలమెట్పల్లి డిపో మేనేజర్ కి తెలుపగా సూపర్ లక్సరీ బస్ రిజర్వేషన్ సౌకర్యం తో ఉదయం 5:15 నడపటానికి అంగీకరించడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఖానాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ బస్ నీ విజయవంతం చేస్తూ హైదరాబాద్ వెళ్ళే ప్రయాణికులు ఈ సర్వీసు ను ఉపయోగించుకోలని మెట్పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కోరుతున్నారు.

## మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి పెళ్లిరోజు వేడుకలు




**ఖానాపూర్ మే 20(ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మూడుసార్లు ఎంపీగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అత్యంత ప్రజాదారణ పొందిన నాయకులు మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల రేవతి వేణుగోపాలాచారిల పెళ్లిరోజు వేడుకలు ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు నాయకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెళ్లిరోజు కేకును కట్ చేసి స్వీట్లు పంచుకొని బాణ సంచాలు పేల్చారు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడం పెంబి దస్తురాబాద్ ఉట్నూర్ ఇంద్రవెల్లి జన్నారంతో పాటు నిర్మల్ ముధోల్ నియోజకవర్గాల్లో ఘనంగా కార్యకర్తలు నాయకులు పెళ్లి రోజు వేడుకలు జరుపుకున్నారు ఉమ్మడి ఆదిలాబాద్ లో మూడుసార్లు ఎంపీగా నిర్మల్ నియోజకవర్గం లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ముధోల్ నియోజకవర్గం లో ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాటిలేని మేటి నాయకుడిగా పేరుగాంచి రాష్ట్ర కేంద్రస్థాయిలో మంత్రి పదవులు చేపట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాలో చేపట్టారని పలువురు అన్నారు.

## రిమేడియల్ తరగతులు ఫలితాలు అందించేనా? నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 20, (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులను సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత పొందేలా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది .డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో విషయాల వారీగా ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ఈ ప్రత్యేక తరగతుల ను నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంది .2025 పదవతరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో నిర్మల్ జిల్లా 15వ స్థానాన్ని కైవసం చేసుకుంది. 300కు పైగా విద్యార్థులు ఆయా విషయాలలో అనుతీర్ణత పొందారు. గతంలో వరుసగా రెండు విద్యా సంవత్సరాలు రాష్ట్రస్థాయిలో పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానం పొందిన నిర్మల్ జిల్లా లో 300 మందికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత కాకపోవడం ఒకంత ఆశ్చర్యాన్ని కలగజేసింది ఆ రెండు విద్యాసంవత్సరాలలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన రవీందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నిర్మల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడంలో కృతార్థులయ్యారు. కాగా ఆయన అవలంబించిన మార్గం సరికాదని సర్వత్రాఆరోపణలున్నాయి. రవీందర్ రెడ్డి స్థానంలో నూతనంగా నిర్మల్ జిల్లా విద్యాధికారిగా రామారావు నియమింపబడ్డారు. ఆయన కూడా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక చొరవ చూపినప్పటికీ గతంలో మాదిరిగా నిర్మల్ జిల్లాలో మొదటి స్థానంలో నిలవడమే లక్ష్యం కాదని పలు సమీక్ష సమావేశాల్లో తెలిపారు. నాణ్యమైన ఫలితాలతో జిల్లా ఏ స్థానంలో నిలిచిన సంతోషిస్తానని ,దానికి ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తానని పలుమార్లు చెప్పడం జరిగింది .ప్రస్తుతం విద్యార్థులను సప్లమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేయడానికి గాను డి ఎస్ సి ఆదేశాల మేరకు విషయాల వారీగా రెమెడియన్ తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫలితాలు వెలువడిన వారంలోనే ఈ రిమెడియలు తరగతులను ఆయా పాఠశాలలో సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెమెడియన్ తరగతిలో నిర్వహించడం విద్యార్థులకు ప్రయోజకరణంగా ఉంటుందని పలువురు విద్యార్థులు తల్లిదండ్రుల అభిప్రాయపడ్డారు కానీ అన్ని పాఠశాలల్లో ఈ తరగతులు నిర్వహించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు విద్యాశాఖ అధికారి సూచనల నిర్లక్ష్యం చేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో అందుబాటులో ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రస్తుతం ఉత్తీర్ణత సాధించిన 300 విద్యార్థులను ఎలాగైనా గట్టెక్కించి 100% ఉత్తీర్ణత సాధించిన సంతృప్తిని పొందాలని కోరారు రెమెడియల్ తరగతులకు సంబంధించిన ప్రణాళికలను జవాబుదారీగా ఉంచాలని ఫలితాల అనంతరం ఎవరు అడిగినా దానిని వారి ముందు ఉంచేలా జాగ్రత్త పడాలని సూచించారు.

## ధాన్యం కొనుగోళ్ల లోడింగ్ తరలింపుల్లో ఆలస్యం ఆందోళనలో నిర్వాహకులు



**ఖానాపూర్ మే 20 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం రైతుల నుండి దాన్యం కొనుగోలుకు ఐకెపి మహిళా సంఘాలు పిఎసిఎస్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేశారు అయితే ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తిచేసి లారీల్లో లోడింగ్ చేసిన అవి తరలింపులో ఆలస్యం జరగడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖానాపూర్ మండలంలోని ఐకెపి సెంటర్ల నిర్వాహకులు తెలిపారు సంబంధిత అధికారులకు తెలుపగా పలు రైస్ మిల్లతో మాట్లాడామని రైస్ మిల్లు లకు ధాన్యం పంపించాలని తెలపడంతో వారిని ఆశ్రయించట%ళి%తో దాన్యం వద్దని తెలపడంవల్ల దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నామన్నారు వాతావరణం మార్పు చెల్లి వర్షం పడినట్లయితే తీవ్ర తీవ్ర నష్టం రైతులకు కలుగుతుందన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చోరువ తీసుకొనిధాన్యం ఎక్కడదక్కడ చేర వేసేలా చర్య తీసుకోవాలని బీర్ నంది నిర్వచింతల్ ఐకెపి సెంటర్లనిర్వాహకులతొ రైతులు కోరుతున్నారు




## ఊపిరి ఆడక28 రోజుల చంటి పాప మృతి తండ్రిపై కేసు నమోదు


### సిఐ సిహెచ్ అజయ్ వెల్లడి



**ఖానాపూర్ మే 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో 28 రోజుల చిన్నారి బాలిక మృతి విషాదం నింపింది కావాలని తండ్రి నిర్లక్ష్యంతో మృతి చెందేలా చేశాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ సిహెచ్ అజయ్ ఎస్సై రాహుల్ గైక్వార్డులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం పట్టణంలోని సుబాష్ నగర్ కాలనీకి చెందిన అలకుంట సుజాతకు గత 28 రోజుల క్రితం ఆడ పాప పుట్టింది. అయితే అలకుంట సుజాత భర్త అలకుంట శేఖర్ ల మధ్య తరచూ గొడవలు ఉండేవని మద్యం తాగి వెళ్ళి తన భార్యను పంపమని సోమవారం అర్ధరాత్రి అలకుంటా సుజాత తన చంటి పాపను తీసుకొని మంచం పైన పడుకోగా, మంగళవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఆమె భర్త అలకుంటా శేఖర్ ఇంటికి వెళ్ళి ఆమె భార్య పడుకున్న మంచంపై పడుకున్నాడని భార్య పక్కన చంటి పాప ఉందని తెలిసి, అతను పడుకుంటే తన పాప ఊపిరి ఆడక చనిపోతుందని తెలిసి కూడా, అతను చంటి పాపపై నిర్లక్ష్యంగా పడుకోవడంతో ఆమెకు ఊపిరి ఆడక పాప చనిపోయిందని. అలకుంటా సుజాత తల్లి అల్లెపూ రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు పవిత్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పాప మృతదేహానికి పోస్టుమార్టం జరిపి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న బాసర భక్తులు





**బాసర మే 20 (ప్రజా జ్యోతి) :** బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు నవీపేట్ మండల్ బినోలలో కాలభైరవ స్వామిని బహుళ అష్టమి నీ మంగళవారం కలిసి రావడంతో కాలభైరవ అష్టమిగా భావించి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి కాలభైరవ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణ రావుని కలసిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు



**ఖానాపూర్ మే 20 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణ రావుని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఉన్నారు.

# నాణ్యమైన విద్యకు శిక్షణ దోహదపడాలి

### ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 20, (ప్రజాజ్యోతి) :** 2025- 26 విద్యా సంవత్సరంలో పాఠశాల తరగతులకు ప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణ ఫలాలు దోహదపడాలని ఆర్‌జెడి సత్యనారాయణ రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో మంగళవారం ప్రారంభమైన రెండవ విడత శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు .మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఈ శిక్షణ వేదిక కావాలని అభిలాషించారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఐసిటి, జియో జిబ్రా, ప్యానల్ బోర్డ్స్ వినియోగంపై పట్టు సాధించాలన్నారు ప్రధానంగా గణితాన్ని బోధించడానికి జియో జీబ్రా, రోబో కంపాస్ లాంటి సాంకేతిక అంశాలను బోధనాభ్యాసనలో అంతర్భాగం చేయాలన్నారు. ఐదు రోజుల శిక్షణలో చర్చించాల్సిన అంశాలను లక్ష్యాలను ఆర్పీలు స్పష్టం చేయాలని తెలిపారు. కేవలం పాఠ్యపుస్తకాల అంశాలను బోధించడం కాకుండా సామాజిక సమకాలీన అంశాలను బయట ప్రపంచంలో వివిధ అంశాల నుండి రక్షణ పొందడానికి కావలసిన సూచనలను విద్యార్థులకు ఉపాధ్యాయులు అందజేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు. విద్యార్థుల సామాజిక, ఆర్థిక, మానసిక అంశాలను పరిగణాలలోకి తీసుకొని ఉత్తమ విద్యను అందించడానికి సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఏఎస్ఓ నరసయ్య డిఆర్పిలు కోర్సు డైరెక్టర్లు ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు - సంఘం బలోపేతానికి కృషి చేయాలి - యూనియన్ నాయకులు గణేష్, సురేష్, చంద్రశేఖర్
- టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక - అధ్యక్ష కార్యదర్శులుగా గోపాల్, బుచ్చయ్య



**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ ,సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాదించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. యునియన్ సీనియర్ నాయకులు గణేష్, సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణ తో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్,కలాల్ సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

**నూతన కమిటీ ఎన్నిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గోపాల్, బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా నర్సింహ యాదవ్, మాధవ చారి,ప్రభాకర్, కోశాధికారిగా భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా సతీష్ బాబు, యాదగిరి, శ్రీనివాస్, సలహాదారు యాదయ్య, ప్రచార కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మస్కాపూర్ పాఠశాల ఫలితాల గోడ ప్రతులు కరపత్రాలు విడుదల




**ఖానాపూర్ మే 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుయాజమాన్యం రూపొందించిన ఎస్.ఎస్.సి. పలితాల గోడ ప్రతులు కరపత్రాలను మంగళవారం గ్రామాభివృద్ధి కమిటీ,పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదవతరగతి ఫలితాల్లో 128 మంది ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం హర్షణీయం అన్నారు. రాత్రి 8 వరకు పదవతరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. 500 కు పైగా మార్కులను 56 మంది విద్యార్థులు సాధించిన ఉమ్మడి జిల్లాలోని ఏకైక పాఠశాల మస్కాపూర్ కావడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మాజీద్ ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, వి.డి.సి. అధ్యక్షులు అద్వాల శంకర్,రాచర్ల లక్ష్మణ్,పుప్పాల గజేందర్, జంగ ఎర్రన్న,రాజారెడ్డి,పుప్పాల ఉపేందర్,మధు, ఉపాధ్యాయులు కుర్ర శేఖర్,వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్,రాపర్తి కిషన్ ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో యువకుడి మృతి



**బోథ్, మే 20 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక న్యూ కాలనీ కి చెందిన షేక్ అమన్ 18 అనే యువకుడు మంగళవారం వడ దెబ్బతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా ఎండలో క్రికెట్ ఆడినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం సమయం క్రీడా మైదానంలో క్రికెట్ ఆడుతూ తీవ్ర వాంతులు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో గమనించిన స్థానికులు బోథ్ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. అనంతరం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందారు.

## తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ వెన్నెలని కలసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్



**ఖానాపూర్ మే 20 (ప్రజా జ్యోతి) :** ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ వెన్నెలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోమర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక అంశాలపై చర్చించారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 20:** పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతరం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఎంతో మహిమగల దేవత అని ఆమె చల్లని దీవెనలు ఈ నగరం పైన ఉండాలని నిత్యం పూజలతో ఈ ఆలయం వెలుగొందుతూ కొలిచిన భక్తులకు కొంగు బంగారం అని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు హన్మంతు శివశంకర్ నాయకులు జే చంద్రశేఖర్. కావలి కాశిం. బేదురి యాదయ్య. నాగేందర్. తిరుపతయ్య. నరేంధర్ రెడ్డి. చర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 20:** పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు సాధారణ ప్రజలకోసం వ్యాపారుల కోసం. హమాలీ వాళ్ల కోసం వివిధ ప్రాంతాల నుంచి మహబూబ్ నగర్ పట్టణానికి వచ్చే వారికోసం తాగునీటి సౌకర్యం కల్పించేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తా వద్ద ముడా నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో వీధి వ్యాపారుల కోసం నిర్మించిన షెడ్. షాపులను ఆయన ప్రారంభించి రోడ్డు మీద వ్యాపారం నిర్వహించే పేదవారికి షాపులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంగా జీవించాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఆయన తెలిపారు. ఇన్నాళ్లు రోడ్డు మీద కూర్చొని వ్యాపారం చేయడం వల్ల పాదాచారులకు వాహన దారులకు సైతం ఇబ్బందులు కల్గేవని ఆయన అన్నారు. ఈ షాపులు అందుబాటులోకి రావడంతో వీధి వ్యాపారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయాజ్. గుండా మనోహర్. శ్రీనివాస్ యాదవ్. సల్మాన్. లీడర్ రఘు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా పోలీసు కార్యాలయంలో వర్టికల్ డీఎస్పీ సుదర్శన్‌కు ఘనంగా వీడుకోలు సమావేశం

– జిల్లా ఎస్పీ డి జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 20:** గత ఏడాది మార్చి నుండి మహబూబ్ నగర్ జిల్లా డీసీఆర్‌బీ విభాగంలో వర్టికల్ డీఎస్పీగా విశేషంగా సేవలందించిన సుదర్శన్ కు ఇటీవల జరిగిన డీఎస్పీ ల బదిలీల్లో భాగంగా హైదరాబాద్ నగరంలోని గోషామహల్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్పీ డి. జానకి. మంగళవారం నాడు సుదర్శన్ కు శాలువాతో సన్మానం చేసి అనంతరం వారు మాట్లాడుతూ సుదర్శన్ తన విధుల్లో అంకితభావంతో పట్టుదలతో పనిచేసిన ఒక ఆదర్శ పోలీసు అధికారి. మహబూబ్ నగర్ జిల్లా పోలీసు వ్యవస్థకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవిగా నిలుస్తాయి. ఆయన భవిష్యత్తు బాధ్యతల్లోనూ మరింత విజయాలు సాధించాలని మనసారా కోరుకుంటున్నాను ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు. డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి. ఆర్ఐ కృష్ణయ్య పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు వృత్యంతర శిక్షణ కార్యక్రమం



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 20:** ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్స్ సగటు జాతీయ సగటు క%శీ%టే తక్కువగా ఉన్నట్లు వెల్లడయింది వారిలో బోధన సామర్థ్యం పెంచడానికి శిక్షణ ఉపయోగపడుతుంది భోజనాన్ని ధాన్యతను పెంచడానికి ఎస్సీఈఆర్టీ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సాధన సర్వే 20212 పోలిస్తే రాష్ట్ర పలితాలు తక్కువగా ఉన్నట్టు గుర్తించింది ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు పెంచేలా సాధికారికత కల్పించడం ప్రభావంతమైన బోధన పద్ధతులపై దృష్టి పెట్టేలా టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్. జనార్దన్, ఆర్. పి. లు డి. సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, మహిపాల్ రెడ్డి కృష్ణారెడ్డి, కుర్మయ్య, దయానంద్ శ్రీనివాస్, రవీందర్, మరియు పి. ఆర్. టి. యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టి. ఎస్. యు. టి. ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య టి. జి. యు. ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఆయకట్టు భూసేకరణ పై సమీక్షా సమావేశం

**గద్వాల మే20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద పెండింగ్‌లో ఉన్న 480 ఎకరాల భూసేకరణపై చర్యలు తక్షణమే ప్రారంభించాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ వారీగా తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), మండల సర్వేయర్, ఇరిగేషన్ అధికారులతో కూడిన ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, భూ సేకరణను వేగవంతంగా చేపట్టాలని



ఆదేశించారు. భూమికి పరిహారం చెల్లించిన వెంటనే సివిల్ వర్క్స్ ప్రారంభించాలని స్పష్టం చేశారు. కాలువల నిర్మాణం వల్ల గ్రామాల అభివృద్ధి, సాగు సౌకర్యాలు ఎలా మెరుగవుతాయో ప్రజలకు వివరించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ ప్రాంతాలను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్. ఈ రహీముద్దీన్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శ నగర్ సర్వే నెంబర్ 523ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 20:** ఆదర్శ నగర్ వికలాంగుల కాలనీలో ఉన్న అన్ని సమస్యలను త్వరలో పరిష్కరించి అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సర్వే నెంబర్ 523 లో గల ఆదర్శ నగర్ కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలో గత పది సంవత్సరాలుగా ఇక్కడ ఏవిధమైన అభివృద్ధి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీ లో జీవనం కొనసాగిస్తున్నవారు పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని వారికి అన్ని వసతులు సమకూర్చాల్సిన అవసరం ఉందని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తాగునీటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆయన తెలిపారు. వెంటనే ఈ ప్రాంతంలో డ్రైనేజీ, సిసి రోడ్లు, ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు చదువుకోవడానికి పాఠశాల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ . రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సౌర గిరి జలం పోడు భూములకు వరం

– సీఎం మాచారం బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

– జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరేరేనయ్య



**నాగర్ కర్నూల్ మే 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, ప్రవేశపెట్టిన ఇందిరా సౌరగిరి జలవికాస పథకం నల్లమల్ల డిక్లరేషన్ ప్రకటించడం ద్వారా నల్లమల్ల ప్రాంతంలోని గిరిజనుల పోడు భూములకు వరం లాంటిదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరే రేనయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మాచారం గ్రామంలో సౌరగిరి జలవికాస పథకానికి రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి 12600కోట్ల రూపాయలు వేచించి, రాష్ట్రంలోని ఆరు లక్షల 76 ఎకరాలకు సోలార్ పంపుసెట్ల ద్వారా సాగు నీరు డ్రిప్ ఇరిగేషన్ లో భాగంగా రెండు లక్షల పదివేల కుటుంబాలకు భరోసాగా నిలిచిన పైలెట్ ప్రాజెక్టును పునాదులు వేసిన, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సోమవారం సభను విజయవంతం చేసి నాయకులకు కార్యకర్తలకు, అదే మాదిరిగా గత వారం రోజుల నుండి ప్రభుత్వ యంత్రాంగం తో పాటు కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఫారెస్ట్ అధికారులతో పాటు ఉన్నత అధికారులకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, దిశా దశ నిర్దేశించిన అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణకి, అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండవల్లిజలంధర్ రెడ్డి కి అదేవిధంగా అచ్చంపేట జిల్లా రాష్ట్రస్థాయి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులకు మాచారం గ్రామ తరఫునప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

## కేంద్ర అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

– కార్మికులకు నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

– సిఐటియు జిల్లా నాయకులు దేశ నాయక్ – అచ్చంపేట మండల కేంద్రంలో నిరసన




**నాగర్ కర్నూల్ మే 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, మంగళవారం కార్మికులచే నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దేశ నాయక్ మాట్లాడుతూ. స్వతంత్ర కాలంలో పోరాటం చేసే సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, నాలుగు లేబర్ కోడ్ ను తీసుకొ రావడం అంటే కార్మికుల హక్కులను కాలరాయడమే తప్ప మరొకటిది కాదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకొస్తూ వ్యవసాయాన్ని కార్పోరేట్ దారుల చేతుల్లో పెట్టడమే మోడీ చేస్తున్న పని అని వారు అన్నారు. ప్రస్తుతం దేశంలో పాకిస్తాన్ భారత్ పాలుగా మా దాడిలో జరిగిన సంఘటన అనంతరం క్లిష్ట పరిస్థితులరీత్యా అనివార్యంగా మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను జూలై 9వ తారీఖున నిర్వహించాలని కార్మిక సంఘాలు పిలిపిచ్చాయని ఆరోజు కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు అమ్రాబాద్ మండల కార్యదర్శి సయ్యద్ మహిళా సంఘం జిల్లా నాయకురాలు నిర్మల ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు శ్రీనివాస్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు పర్వతాలు ఏ పర్వతాలు గ్రామపంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి అంకులయ్య గోదాం కార్మికులు రేనయ్య హమాలి కార్మికులు లక్ష్మయ్య రేనయ్యగౌడ్ తిరుపతి రాజు శ్రీను లచ్చిరం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో రోజురోజుకు జనసేన పార్టీని బలోపేతం






**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం కర్ని గ్రామంలో ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులు స్వచ్ఛందంగా డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక స్వయంభు శ్రీ గుంటిరంగ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యంగా యువత అవినీతి లేని రాజకీయా పార్టీలలోకి చేరాలని ప్రజా సమస్యల పైన పోరాడాలని స్థానిక సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం అవుతుందని ఇక ముందు కూడా పూర్తిస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు యువత ముందుకు రావాలని జనసేన పార్టీ ముఖ్య నాయకులు దండు గౌడి బాల్ రెడ్డి కలల్ రామన్ గౌడ్ జనసేన పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కటికేలి ఉమేష్, వాకిటి శివరాజ్, కుమ్మరి లింగప్ప, కుమ్మరి నరసింహ, కుమ్మరి శివప్రసాద్, దండు నరసింహ, వాకిటి నరేష్, నవీన్ కుమార్, దండు శివ, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** రైతులకు సేంద్రీయ వ్యవసాయం అవగాహన కల్పించి ప్రోత్సహించాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మిరాస్పల్లి వద్ద ఉన్న కొండా రెడ్డి సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి రసాయన ఎరువులు, పిచికారీలు వాడకుండా 20 ఎకరాల్లో రైతు సాగు చేస్తున్న వంగడాలను పరిశీలించారు. ఎలాంటి ఎరువులు వాడుతారు, ఎరువులు ఏ విధంగా తయారు చేస్తున్నారు, ఏ రకమైన వ్యవసాయం చేస్తున్నారు, లాభం ఎలా గడిస్తున్నారు అనే అనేక అంశాలను కలెక్టర్ రైతు కొండా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ రంగంలో ఇంత సాంకేతికత, నైపుణ్యం ఎక్కడి నుండి పొందారు అని రైతును ప్రశ్నించారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సాగు చేస్తున్న మామిడి, బత్తాయి, జామ, బొప్పాయి, ఇతర అంతర్గత పంటలను పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జిల్లాలోని ఇతర పెద్ద రైతులను చూపించి సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా పామాయిల్ సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి, రైతు కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే

## ముఖ్య అతిధిగా పశ్చిమ ఎమ్మెల్యే హాజరు





**హసన్ పర్తి, మే-20(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాల్ పూర్ లోని కళా బ్యాంకట్ హాల్ నందు 1,2, 44, 45, 46,55, 56,64,65,66వ డివిజన్ల,హసన్ పర్తి మరియు ఐన వోలు మండలాల పరిధిలోని నాయకలు, కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మాక్సూద్ అహ్మద్,టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ టీపీసీసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన చేపట్టడం జరిగిందని అన్నారు. క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నూతన అధ్యక్ష మరియు కమిటీల ఎంపికపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోందని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ తరుణం ఉపయోగకరంగా ఉండబోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పాత, కొత్త నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలను అందించారని ప్రజలకు పార్టీకి వారధులుగా నిలిచిన వారికి ఈ కార్యక్రమం ద్వారా నూతన ఒరవడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని అన్నారు. ఎంపిక, ఎన్నిక పద్ధతితో పార్టీ కమిటీలో నియామకం చేయాలి అన్నారు. గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్యాడర్ కృషితోనే ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ పెరిగింది అని, కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం, కులగనను చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్యాడర్ కు గౌరవం ఉంది ,పార్టీ జెండా పట్టి పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు. క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్ ,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.నేను కూడా విద్యార్థి దశలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తోకల దేవేందర్ రెడ్డి గార్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంస్థ ఎన్ఎస్‌యుఐలో చురుగ్గా పని చేశానన్నారు. పార్టీ కోసం కష్టపడే వారి అరత ప్రకారం పదవులు వస్తాయి అని పాత, కొత్త,నాయకులు అందరూ కలుపుకొని పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి రెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపల్లిలో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



**ములుగు, మే20(ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ భక్తుల నగర సంకీర్తన మంగళవారం. ఘనంగా నిర్వహించారు. నగర సంకీర్తన హనుమాన్ దేవాలయం నుండి మొదలుకొని గ్రామ పురవీధులలో తిరిగి దేవాలయం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. భక్తిబావ గీతాలతో జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. హనుమాన్ భక్తులు మాట్లాడుతూ..నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన భక్తులకు ఆ భగవంతుని కృపాకటాక్షాలు వారి కుటుంబాలకు వారికి కలుగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు.స్వాములు,కన్య స్వాములు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన




**తొర్రూరు, మే 20 (ప్రజాజ్యోతి) :** కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న జరుప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ అన్నారు. మంగళవారం తొర్రూర్ లోని పూలే విగ్రహం వద్ద కార్మికులతో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు . వారు మాట్లాడుతూ కోట్లాదిమంది కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అనేక నివేదికలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. 45 కోట్ల మంది కార్మిక వర్గం హక్కులను హరిస్తూ కార్పొరేట్, బహులజాతి కంపెనీల లాభాల కోసం నూతన లేబర్ కోల్డ్ తీసుకొచ్చారని ఆరోపించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాల రాస్తున్న మోడీ సర్కార్ పై కార్మిక వర్గం గ్రామీణ ప్రాంత రైతాంగం ఐక్యంగా సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు.ఉపాధి, సామాజిక భద్రత ప్రతి కార్మికుడి హక్కు అని దానిని కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం సంగటితమై ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయటమే జులై 9 న దేశవ్యాపిత కార్మిక సార్వత్రిక సమ్మె అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జమ్మల శ్రీను, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం లక్ష్మణ్,టియుసిఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, గుండాల సోమ నరసయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, మాచర్ల మురళి, ధారావత్ వెంకన్న, ధారావత్ ఎంకన్న, చెడుపల్లి యాకయ్య, వీరన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాపులలో బెల్ట్ దందా.. బెల్ట్ షాపులలో వసూళ్ల దందా

**- పేరుకు దుకాణాలు లోపట మొత్తం మద్యం బాటిళ్ళు**



**వర్ధన్నపేట, మే 20 (ప్రజాజ్యోతి) :** పుట్టగొడుగుల వెలుస్తున్న బెల్ట్ షాపులు. ఏరులై పారుతున్న మద్యం.;;పేరుకు కిరాణం దుకాణాలు లోపట మద్యం బాటిళ్లు. ప్రభుత్వ జీతభత్యాల కంటే బెల్ట్ షాపుల మామూలే ఫుల్ వసూల్. ఒక్కో షాపుకు 2000 మామూలు కిందిస్థాయి అధికారుల వసూళ్లు . గ్రామాల్లో ప్రజల గుసగుసలు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఏరులై పారుతున్న మద్యం పట్టించుకోని అధికార యంత్రాంగం. గతంలో ఒక ప్రతిపక్ష నాయకుడు బంధువు ఇంట్లో శుభకార్యం జరుగుతే నాలుగు బాటిలకే హంగామా చేసిన అధికార యంత్రాంగం. ఎక్సైజ్ శాఖ, విజిలెన్స్ శాఖ, త్రిబుల్ ఆర్ సినిమా చూపించారు. కానీ బెల్ట్ షాపు నిర్వాహకులు ఒక్కో వ్యక్తి 10 మద్యం పెట్టలు ఆటోలో తీసుకు వెళ్తున్న ఎక్సైజ్ శాఖ కనుసైగల్లో తరలిస్తున్న వారి దృష్టికి తీసుకువచ్చిన. తన ఇంట్లో ఫంక్షన్ ఉంది. అందుకే తీసుకెళ్తున్నాడు అని వివరణ ఇవ్వడం. ఆశ్చర్యంగా, వింత కలిగిస్తుంది. నాలుగు బాటిలకు కేసులు రాసి నానా రాద్ధాంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగం ఒక వ్యక్తి 10 నుండి 15 బాక్సులు తీసుకువెళ్లిన ఎక్సైజ్ శాఖ వైన్స్ యజమానిపై బెల్ట్ షాపులపై చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడం పై మండలంలో అధికారులపై అనుమానాలు కలిగిస్తున్నాయని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు. రోజుకు మండల కేంద్రంలో వందల సంఖ్యలో ఆటోలలో మద్యం పెట్టెలు విచ్చలవిడిగా తరలి వెళ్తున్న నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ఎక్సైజ్ శాఖ ఉన్నదా నిద్ర మత్తులో వ్యవహరిస్తున్నదా ?;;అని ముక్కున వేలు వేసకుంటున్న ప్రజానీకం. ఈ;;అక్రమ మద్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బెల్ట్ షాపులను ఉక్కు పాదంతో అణచివేయాలని ప్రజా సంఘాలు పలువురు మేధావులు హెచ్చరించారు..

# దళిత విద్యార్థిని కొట్టి మూత్రం తాగించిన నిందితులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవాలి



**చిట్యా(ప్రజా జ్యోతి) మే 20 :** దళిత విద్యార్థిని కులం పేరుతో దూషించి కొట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో అంబేద్కర్ ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మల్లయ్యలు మాట్లాడుతూ బిటెక్ చదువుతున్న దళిత విద్యార్థిని కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టడమే కాకుండా మూత్రం తాగించిన నిందితులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోని వారిని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని ఓ కళాశాలలో జేమ్స్ అనే దళిత విద్యార్థి బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అదే కళాశాలలో యశ్వంత్ అనే నాయకుడు కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా అవమానించినాడని అలా కులం పేరుతో అవమానించ వద్దని అన్నందుకు జేమ్స్ పై కక్ష పెంచుకుని యశ్వంత్ నాయుడు రౌడీ షీటర్ రూపేష్, మరో రౌడీ షీటర్ చోట బ్లేడ్, కిరణ్ ,జగ్గ, నాని లతో కలిసి కారులో కిడ్నాప్ చేసి పిడు గుద్దులు గుద్దుతూ హాకీ స్టిక్స్ తో పాటు రాడ్ల దాడి చేసి కత్తి తో తలపై గాయపరిచి మానవత్వం మంట గలిపి నా ట్లమూత్రం తాగించిన దుండగులను చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# సిఈఐఆర్ పోర్టల్



**చిట్యాల(ప్రజాజ్యోతి) మే 20 :** మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన అచ్చే భాస్కర్ తన మొబైల్ ఇంట్లో నుండి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గత 8 నెలల క్రితం చిట్యాల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేశాడు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఉన్నట్లు కానిస్టేబుల్ లాల్ సింగ్ గుర్తించి. అక్కడి నుంచి తెప్పించి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి హెడ్ కానిస్టేబుల్ సురేందర్ పాల్గొన్నారు.

# పండుగలా శ్రీ హనుమాన్ శోభాయాత్ర





**చిట్యాల(ప్రజాజ్యోతి) మే 20 :** రామనామస్మరణతో మారుమోగిన చిట్యాల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి శోభాయాత్ర చిట్యాల మండల కేంద్రంలోని చింతలపల్లి,చిట్యాల, రాంనగర్ కాలనీలో పండగల జరిగింది. హనుమాన్ భక్తుల శ్రీ రామనామ స్మరణతో చిట్యాల పులకరించింది. ఉదయం 4.30 గంటలకు ప్రారంభం చింతల్లపల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభయాత్ర చిట్యాల చౌరస్తా, చిట్యాల గ్రామపంచాయతీ, రాంనగర్ కాలనీ వీధుల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. ఈ పవిత్ర కార్యక్రమానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. శ్రీ హనుమంతుని అనుగ్రహాన్ని పొందగలరని మనసారా కోరుకున్నారు. హనుమాన్ మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని నగరసంకీర్తన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డే కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఈటెల



**హసన్ పర్తి, మే-20(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రం లోని ఎర్రగట్టు గుట్ట వద్ద గూడూరు అనూష,రమేష్ యాదవ్ లకు చెందిన లిటిల్ హార్ట్స్ డే కేర్ సెంటర్ ను పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్ పర్తి మరియు కమలాపూర్ మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలి

**- జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే**



**దామెర, మే 20 (ప్రజాజ్యోతి):** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. హజ్రత్ సైలాని బాబా గంధము ఉర్సు జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో మే 21వ తేదీ(బుదవారం) రోజున జరిగే గంధం జాతర ఉర్సు ఉత్సవాలను ఏర్పాట్లను దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించి, అని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని వినతి పత్రం అందించిన రైతులు

**- పార్టీలకు అతీతంగా ఒక్కటైన రైతులు**



**దామెర, మే 20 (ప్రజాజ్యోతి) :** రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని దామెర మండల కేంద్రానికి చెందిన రైతులు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. రైతులు రోడ్డు నిర్మాణంలో అందరి భాగస్వామ్యంతో కొంత మేర పనులు మొదలు పెట్టారు. దామెర మండలంలో రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు స్వచ్ఛందంగా అందరు కలిసి రోడ్డు పనులు చేస్తున్నారు. దామెర మండల కేంద్రం నుండి ఓగులాపూర్ శివారు వరకు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు సరిగా లేకపోవడంతో రైతులు బావుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో వ్యవసాయ పనులకు బావుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు అవుతున్నాయని ఎమ్మెల్యే కు రైతులు తమ గోడు వినిపించారు. రైతులు మాజీ ఎంపిటిసి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసి రోడ్డును మరింత అభివృద్ధి చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు దామెరుప్పుల సదయ్య, వేల్పుల సుధాకర్, దామెర స్వామి, దామెర సహోదరు, గాలి రామచందర్, మాదాపూర్ రమేష్, దామెర కుమారస్వామి, దామెరుపుల సాంబయ్య, దామెరకోర్నేలు, ఎడ్ల సంపత్, దామెరకోర్నేలు, దామెర ప్రకాష్, దామెర రామదాసు, ఆలేటి నాగరాజు, దామెర శారద, మాదరపు చేరాలు, పుల్లూరి సురేష్ పాల్గొన్నారు.

# ఇబ్బంది పేడుతున్న కళాశాల మైదానం

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**





**పరకాల, మే 20, ప్రజా జ్యోతి :** పరకాల ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పరకాల మున్సిపల్ మాజీ తాజా కౌన్సిలర్లు పోరండ్ల సంతోష్, పసుల లావణ్య రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణంలో ముఖ్య మైదానమైన ప్రభుత్వ కళాశాలలో కళాశాలను కూల్చి అందులో నుండి తీసిన బండలు ఐరన్ తదితర ముడి పదార్థాలను మైదానంలో ఎక్కడపడితే అక్కడ వేయడంతో వేసవి సెలవులకు వచ్చిన విద్యార్థులు క్రీడా మైదానాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, అదేవిధంగా మహిళలు, యువకులు, వృద్ధులు తదితరులు క్రిడ మైదానంలో ఉదయం సాయంత్రం వాకింగ్ చేస్తూ ఉంటారని మైదానం సక్రమంగా లేకపోవడంతో పరకాల నుండి హుజురాబాద్ రోడ్డు మార్గంలో వాకింగ్ చేయడంతో ప్రమాదలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని మైదానాన్ని ప్రజలకు వినియోగంగా తయారు చేయాలని డిమాండ్ చేశారు.

# ఇనగాల చారిటబుల్ ట్రస్టు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- ప్రారంబించిన కుడా ఛైర్మన్ ఇనగాల**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 20, ప్రజా జ్యోతి :** ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో కౌకొండ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి రూ. 20,016/-, రెండవ బహుమతి రూ. 10,016 నగదు బహుమతిని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు చేయాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**



**పాలకుర్తి మే 20/ ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్స రాలుగా పరిపాలన నిర్వ హిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు అనిచివేసే విధంగా బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకు వచ్చిందని ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్లలో పొందుపరిచిందని విమ ర్శించారు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కార్పొరేట్ అనుకూల విధానాలు తీసుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూన్నాయని, దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా. కార్మికులు ఉద్యమించాల న్నారుజ.ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య,ఏనుగతల వెంకన్న, షేర్ సమ్మయ్య, గాదపాక కుమార్, ఎల్లయ్య, తోటరాజు, దండు కృష్ణ, ఎండి మైబు, ఈ రెంటి నాగన్న, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేవీటి స్పోర్ట్స్ వార్షికోత్సవ వేడుకలు

- కర్నాటి వెంకటేష్ 58వ జయంతి
- చేనేత మహిళలందరికి వైద్య సేవలు అందిస్తాం
- కేవీటి స్పోర్ట్స్ అధ్యక్షులు కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం

**భూదాన్ పోచంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి)**

రానున్న కాలంలో కేవీటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో చేనేత మహిళలందరికి ఉచిత వైద్య సేవలు అందిస్తామని కేవీటి స్పోర్ట్స్ అధ్యక్షులు కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కేవీటి కోవెలలో కెవిటి స్పోర్ట్స్ క్లబ్ 36వ వార్షికోత్సవ వేడుకలు అలాగే కర్నాటి వెంకటేష్ 58వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీటి స్పోర్ట్స్ ల అధ్యక్షుడు కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం సంఘ భవనంలో కర్నాటి వెంకటేష్




చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కాలనీలోని పలువురు పేదలకు బియ్యాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా కేవీటి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్య వైద్యంతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ యువజన సంఘంగా అవార్డు పొందిందని గుర్తు చేశారు. అలాగే రానున్న రోజుల్లో పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యంగా మహిళలకు వైద్య సేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో కేవీటి స్పోర్ట్స్ ప్రధాన కార్యదర్శి ఏలే ఉమాశంకర్ సభ్యులు వళ్ళందాస్ మహేష్ కొంక సతీష్ మహేశ్వరం వెంకటేష్ తడక విష్ణు సీత శ్రీనివాస్ గద్దం దేవిక నందన్ మంగళపల్లి రాజా రమేష్ మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, మే 20,(ప్రజా జ్యోతి):

మద్దిరాల మండల పరిధిలోని లాక్యా తండా గ్రామంలో మాజీ జెడ్పిటిసి బానోతు మాన్సింగ్ సోదరుని కుమారుడు సురేష్- అనూష నూతన వధూవరుల వివాహ రిసెప్షన్ మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వివాహ



మహోత్సవానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందులు సామెల్, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. కొత్త దంపతులు ఒకరికోకరు అన్యోన్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, నాగారం మాజీ జెడ్పిటిసి కడియం పరమేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, పోలేపాక రామచంద్రు, పచ్చిపాల సుమతి వెంకన్న, అంజయ్య, లింగన్న, ఎల్లేష్, శ్రీను, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## పచ్చిరొట్టె ఎరువుల వినియోగం తో అధిక దిగుబడి వస్తుంది

### -ఏవో సైదా నాయక్

**మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ):**

పంటల అధిక దిగుబడి సాధించాలంటే పచ్చిరొట్టె ఎరువులు



వినియోగించుకోవాలన్నారు మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్. మంగళవారం మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామం నందు ఉన్న తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ యందు విత్తనాల శాంపిల్స్ సేకరించి పరీక్ష కోసం ల్యాబ్ కు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పిఎసిఎస్ మిర్యాలగూడ నందు పచ్చి రొట్టె ఎరువులు పచ్చి రొట్టె విత్తనాలు అయిన జీలుగ, జనుము మరియు పిల్లి పెసర విత్తనాలు సబ్సిడీ పై రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున రైతు సోదరులు అందరూ తీసుకొని తొలకరి వర్షాలు పడ్డప్పుడు చల్లుకొని పూత దశలో లేదా 45 రోజుల్లో మడులల్లో కలియదున్ని వరి పంట వేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. దీనివల్ల భూసారం పెరిగి దిగుబడులు గణనీయంగా పెరుగుతాయన్నారు. జిలుగు విత్తనాలు 30 కేజీల బ్యాగు రూ. 2,137.5, జనుము విత్తనాలు 40 కేజీల బ్యాగు రూ. 2,510, పిల్లి పెసర విత్తనాలు 20 కేజీల బ్యాగు రూ.2,055 రూపాయలుగా ఉన్నాయన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ రైతులు అధిక దిగుబడి సాధించాలని కోరారు.

## నూతన తహశీల్దార్ గా శ్రీనివాస్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి):

మండల నూతన తహశీల్దార్ గా పి.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు



స్వీకరించారు. ఆయన వలిగొండ నుండి బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఇన్చార్జ్ తహసిల్దారుగా మండల డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరావు విధులు నిర్వహించడం జరిగింది. నూతన తహశీల్దార్ రాక సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 3 సంవత్సరాలలో ఎస్ ఎల్ బి సి సొరంగం పనులను పూర్తి చేస్తాం

### జిల్లా రైతాంగం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ మే 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, ఇందులో భాగంగానే కోటీశ్వరులు తినే సన్నబియాన్ని పేదలకు అందించడం జరుగుతున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి. ఎడవెల్లి గ్రామ చెరువు కు సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ప్రారంభించారు. జిల్లా రైతాంగం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా జి. యడవల్లి చెరువు తూము ,ఇతర పనుల మరమ్మతుకు గాను కోటి రూపాయలను డి ఎం ఎఫ్ టి ద్వారా మంజూరు చేయడమే కాకుండా, బుధవారం నుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 4000 కోట్ల రూపాయల వ్యయంతో ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు చేపట్టడం జరిగిందని, అయితే అటువైపునుండి సొరంగం కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయినప్పటికీ తిరిగి పనులను ప్రారంభించి మూడు ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని చెప్పారు. ఎడవల్లి గ్రామంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో 80 మందికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీనితొపాటు, 5 కోట్ల రూపాయలతో బీటి రోడ్లు, 30 లక్షల తో డ్రైనేజీ మంజూరు. చేశామని తెలిపారు. ఎడవల్లి చెరువు మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కనగల్ ఆస్పత్రిలో గ్లూకోమా కంటి పరీక్షలకై అధునాతన యంత్రం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఆస్పత్రి మాదిరిగా కనగల్ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందని వెల్లడించారు. కనగల్ మండల మహిళా సమాఖ్య సభ్యులకు అయిటి పాములలో లాగే సోలార్ విద్యుత్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏవైనా సమస్యలు ఉంటే మండల ప్రజలు తన దృష్టికి రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఉదయసముద్రం, బ్రాహ్మణ వెల్లేముల తదితర ప్రాజెక్టుల ద్వారా నీరు వృధా కాకుండా ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ తో పాటు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి నీటి సద్వినియోగానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎడవల్లి చెరువు తూము గండి వల్ల నీరు వృధా అవుతున్నదని తెలుసుకొని ఆ చెరువు పనులు మరమ్మతుకు మంత్రి ఆదేశాలతో నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే వానకాలం నాటికి మరమ్మతులను పూర్తి చేసి రైతుల కు చెరువు నుండిపూర్తి స్థాయిలో నీరు పొందే విధంగా చర్యలు తీసుకుంటామని, అధికారులు నిర్దేశించిన సమయంలో నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. 30 లక్షలతో ఎడవల్లి గ్రామానికి డ్రైనేజీని మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామ పెద్ద, నాయకులు అనంతరెడ్డి మాట్లాడుతూ ఎడవల్లి చెరువు గండిని పూడ్చేందుకు అడిగిన వెంటనే కోటి రూపాయలు మంజూరు. చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దొరేపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు లో భాగంగా మిగిలిపోయిన పనులను, అలాగే లక్ష్మీదేవి గూడెం వరకు నిర్మించే రోడ్డు బ్యాలెన్స్ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పద్మ, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల జాతరను జయప్రదం చేద్దాం

### హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి

### టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్

**నల్గొండ మే 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందం గా తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె

అన్నారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి



నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ కోరారు. టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రోజు ఈనెల 31 వ తేదీన 25 సంవత్సరాల సంద ర్భంగా హైదరాబాద్ లో నిర్వహిం చే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ లో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించి0ద న్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిల బడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎ ఫ్ఏర్పడి 25 సంవత్సరాలు, పూర్తి అవుతున్న సందర్భంగా హైదరా బాద్ లోని జలవిహార్ లో "జర్నలిస్ట్ ల జాతర" ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీ ల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రవితోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు కావాలని



వీరస్వామి, యూనియన్ జిల్లాప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలింక గురుపాదం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి సల్వాది జానయ్య, కార్యవర్గం సభ్యుడు కంబంపాటి సతీష్, నాయకులు కంది వేణు, శ్రీనివాస్, దండంపల్లి రవి కుమార్, ఉబ్బని సైదులు, ఓడపల్లి మధు, ముచ్చర్ల శ్రీనివాస్, పెద్దగోని మధు, మహేశ్వరపు రాంప్రసాద్, రె మిడాల మధు, పాలకూరి శేఖర్, జాజాల కృష్ణ, భాస్కర, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందంటూ వ్యవసాయ కార్మికుల నిరసన

**మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ):**

గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు . దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్రకమిటీ పిలుపుమేరకు మంగళవారంమండలంలోని తుంగపాడు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం ను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకుప్రయత్నిస్తుందని ఆరోపించారు.అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. దాని ఫలితంగా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడం వల్ల గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి దొరుకు తుందని దీనికోసం బల మైన పోరాటాలు చేయా ల్సిన అవసరం ఉందన్నా రు. ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్టు అందుబాటు లో ఉంచాలని కోరారు. కుటుంబంలో అందరికీ ఉపాధి పని కల్పించి ఆదుకోవాలని అన్నారు. పథకం నిర్వీర్యం కాకుండా బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రెట్లుపెంచాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఉపాధి హామీ కూలీలు మద్దతు నిలవాల ని కోరారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరెడ్డి, కందుకూరి రమేష్, శరబ్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గట్టిగా అనుకోండి సారు... అయిపోతుంది

- అభివృద్ధికి ఆమడ దూరంలో చింతలపాలెం
- ఉత్తమ్ గెలుపు తో మండల ప్రజల్లో ఆశలు
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- అయినా అభివృద్ధి పనుల్లో తీవ్ర జాప్యం
- ఉత్తమ్ చొరవ చూపాలని ప్రజల ఆకాంక్ష

చింతలపాలెం మే 20 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ సరిహద్దు మండలమైన చింతలపాలెం అభివృద్ధి కి ఆమడ దూరంలో నిలిచిపోయింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత 2016 లో ప్రభుత్వం నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో భాగంగా చింతలపాలెం గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. పేరుకు మండల కేంద్రమైన



మౌలిక వసతులు కల్పనలో అభివృద్ధికి చాలా దూరంగా ఉంది. మండల కేంద్రంగా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. పలు భవనాల్లో వసతులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. క్రిష్టపట్టి నుండి మండల కేంద్రానికి వచ్చే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో కొత్తగా ఏర్పడిన మండల కేంద్రం అభివృద్ధి పథంలో ప్రయాణించాల్సింది పోయి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. హుజూర్ నగర్ శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గత ఎన్నికల్లో గెలిచాక ఇక్కడ ప్రజల్లో మండలం అభివృద్ధి చెందుతుందన్న సంతోషం నెలకొంది. ఉత్తమ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండలంలో పరిపాలన సౌలభ్యం కొరకు పలు ప్రభుత్వ భవనాలకు నిధులు మంజూరు చేశారు.



వీటిలో తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రులు, పలు రహదారి అభివృద్ధి పనులు ఉన్నాయి. గత సంవత్సరం నవంబర్ 24న అంగరంగ వైభవంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి ఐదు నెలలు దాటిన అధికారుల నిర్లక్ష్యమో అలసత్వమో గాని ఇప్పటివరకు ప్రభుత్వ భవనాల నిర్మాణం ప్రారంభం కాలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి హోదాలో రాష్ట్ర రాజకీయాల్లో బిజీగా ఉండటంతో, స్థానిక అభివృద్ధిపై నేరుగా పర్యవేక్షణ లేకపోవడంతో అభివృద్ధి పనుల్లో జాప్యం నెలకొంటుంది. అధికారుల అలసత్వం, సంబంధిత శాఖల సమన్వయ లోపం కలసి,



చింతలపాలెం అభివృద్ధిని నత్తనడక కంటే అధమ స్థితికి నెట్టేసింది. ఇప్పటికైనా ఉత్తమ్ సారు తలుచుకుంటే శరవేగంగా అభివృద్ధి పనులు మొదలవుతాయని మండల ప్రజలు ఆశిస్తున్నారు. అందుకే గట్టిగా అనుకోండి సార్...... అయిపోతుంది.

## అన్న వదినలను గాయపరచిన తమ్ముడు

### ఘర్షణలో వ్యక్తులకు గాయాలు

కోదాడ టౌన్ ,మే 20 (ప్రజా జ్యోతి):

తండ్రి సమాధికి ఫోటో పెట్టేందుకు వెళ్తున్న విషయంలో అన్నదమ్ములు ఆదివారం ఘర్షణకు పాల్పడడంతో కొందరికి గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మం గ్రామానికి చెందిన అన్న అన్నెం సంజీవరెడ్డి, తమ్ముడు అన్నెం అంజిరెడ్డి వర్గీయులు, మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.



తన తండ్రి సమాధికి ఫోటో పెట్టేందుకు సంజీవరెడ్డి వెళ్లగా గొడవకు దిగినారు. ఆదివారం ఓ శుభకార్యానికి హాజరై సంజీవరెడ్డి ఇంటికి వెళ్లి అంజిరెడ్డి అతని భార్య రాజ్యలక్ష్మి, మరో వ్యక్తి కొప్పుల వెంకటరెడ్డి ఇంటి మీదకి వెళ్లి దాడి చేయగా సంజీవరెడ్డి తలకి తీవ్ర గాయాలయ్యాయి. భార్య మాధవికి స్వల్ప గాయాలయ్యాయి. పరస్పరం దాడులకు పాల్పడడంతో గాయాలయ్యాయి. కోదాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించామని బాధితులు తెలిపారు. దీనిపై కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం




**బాల్కొండ** బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవళిక కంటి పరీక్షలు నిర్వహించి మోతి బిందువు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లైన్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రతి మంగళవారం కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు ఈ ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం కోరారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ చెక్కులను పంపిణీ



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్** నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్. రేకులపల్లి భూపతి రెడ్డి గారు జక్రాన్ పల్లి గ్రామ మానికి సుమారు ఐదుగురు లబ్ధిదారులకు దావుల సుశీల మంతెన నర్సు సైదా ఫిరణ బేగం ఆర్ భాగ్య పి వాణి వీరికి ఎమ్మెల్యే గారు చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి వినోద్ మండల మైనారిటీ అధ్యక్షుడు సైకిల్ టెక్స్ అక్బర్ రహమత్ అలీ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ప్రారంభించిన ఎంఈఓ – కట్ట ఆంజనేయులు



**రెంజల్, మే 20(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. రెంజల్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠాశాల ఆవరణలో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్య శిబిరంలో డిఆర్పి లు తెలియజేస్తున్న విషయాలు అవగాహనతో అవలంబించుకొని విద్యార్థిని, విద్యార్థులు తరగతి గదులలో బోధించే బోధన అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాలని కొనియాడారు. ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి 24 తేదీ వరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ శిబిరంలో చురుకుగా పాల్గొని నూతన విషయాలను చేర్చుకొని విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరి విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల పీఆర్టీయూ అధ్యక్షులు టి సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, నరేంద్ర, శేఖర్ మయూరి, తదితరులు పాల్గొన్నారు.

## సిందాట కళాకారులకు ఆర్థిక సాయం అందించిన సుభాష్ రెడ్డి



**బీబీ పేట ప్రజాజ్యోతి మే 20.** ఎవరికి ఏ సహాయం అవసరం వచ్చినా తన దగ్గరికి వచ్చి తమ సమస్యను వివరిస్తే సమస్య పరిష్కారానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ తన మానవత్వాన్ని చాటుతూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత సుభాష్ రెడ్డి. వారు వృత్తి రీత్యా. సిందోళ్ళు..సిందట కళాకారులు కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండలం, జనగామ గ్రామానికి వచ్చి గ్రామంలో తమ కలను ప్రదర్శిస్తున్న సమయంలో గ్రామస్తుల ద్వారా సుబాష్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకుని వారు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి కళాకు సంబంధించిన సామగ్రి కొరకు ఆర్థిక సహాయం అడిగి సాధక బాధకలు తెలుపగా వెంటనే సుభాష్ రెడ్డి స్పందించి ఎస్సార్ ఫౌండేషన్ ద్వారా 11000, వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు బోదాస్ సాయికుమార్, చాట్ల బాబు, కిషన్ రావు, సింధు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇకనైనా గంగమ్మ వాగు బ్రిడ్జి పనులను పూర్తి చేస్తారా లేదా – రామారెడ్డి మండల బీఆర్ఎస్ నాయకులు



**రామారెడి మే 20 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ నాయకుల విలేకరుల సమావేశంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేలా శ్రీనివాస్, తో కలిసి మాట్లాడడం జరిగింది. గత ప్రభుత్వంలో రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం కు అప్పటి తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మూడు కోట్ల 8 లక్షలతో భూమి పూజ చేయడం జరిగింది. పనులను ప్రారంభించడం జరిగినది. కానీ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినా ఇంకా పనులను పూర్తి చేయక పొగ కాలయాపన చేయడం ఎందుకు సంకేతం.? ప్రజలు రైతులు అందరూ కూడా ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ ప్రభుత్వము అధికారులు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే స్పందించి వచ్చే వర్షాకాలపు లోపల బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలతో ప్రజలతో రైతులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం, వంటావార్పు, రాస్తారోక చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, కన్నాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సు, ఇసనపల్లి బిఆర్ఎఫ్ అధ్యక్షులు గంగాధర్,జి. శంకర్, గొల్లపల్లి మాజీ వార్డ్ మెంబర్ మల్లేష్ యాదవ్, రామారెడ్డి మాజీ టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ సుధాకర్, బిఆర్ సీనియర్ నాయకులు జంగం లింగం, పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20.** మంగళవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 19 సాయిలన్ బాబా కాలనీ లో జరీనా బేగం నకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవుట్ ఇవ్వడం జరిగిందని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి దశలవారీగా నిర్ధిష్ట సమయంలో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్, ఏ ఈ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సహాయనిధి చెక్కుల పంపిణీ



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 20** బిబిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ర్ ఫ్) లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బిబిపేట్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో సహాయ నిధి చిక్కులు పంపిణీ చేసిన తర్వాత శాసనసభ్యులు మాట్లాడుతూ అర్హత ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ కచ్చితంగా అందేలా కృషి చేస్తానని ఈ విషయంలో ఎవరు కలత చెందవద్దని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి కామారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, బిబిపేట్ గ్రామ సెక్రెటరీ రమేష్, ఏపీవో అబ్బా గౌడ్ లబ్ధిదారులు బిబిపేట్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి



**రాజంపేట మే 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయబడ్డాయి. మొత్తం ఆరు మంది లబ్ధిదారులకు ఈ సహాయం లభించింది. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, "సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరం లాంటిది. ఈ నిధిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ప్రజల సమస్యల పరిష్కారానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను. ఎవరైనా నేరుగా నన్ను కలవొచ్చు,అని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, ఎంపీడీవో రఘురాం, ఆర్ఎస్ఐ లక్ష్మయ్య, బీజేపీ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుర్రాల రాము, పిట్ల శ్రీను, జుక్కంటి రాజిరెడ్డి, గడ్డం మీది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రౌడీయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం – రౌడీలపై ప్రత్యేఖ నిఘా – జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20.** కామారెడ్డి జిల్లాలో రౌడీయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని, ప్రతి ఆరు నెలలకోసారి రౌడీ మేళ నిర్వహించడంతో పాటు రౌడీలపై ప్రత్యేకంగా నిఘా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన రౌడీ మేళాలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు రికార్డ్స్, జిల్లా పోలీసు అధికారుల కమిటీ నివేదిక ప్రకారం మంచి ప్రవర్తన కనబరిచిన 13 మంది పై రౌడీ షీట్లు కేసులను ఎత్తివేత ఎత్తివేయడం జరుగుతుందన్నారు. నిష్పక్షపాత విచారణతో కమిటీ నివేదిక ఆధారంగా 10 ఏళ్ల సత్ప్రవర్తనకు రౌడీషీట్ తొలగింపు మార్గం చేయడం జరిగిందని, పద్ధతి మార్చుకోని వారి షీట్స్ యదవిధిగా కొనసాగుతుందని ,జిల్లాలో నేరాలకు, బెదిరింపులకు, దందాలకు తావులేదు అన్నారు. రౌడీషీటర్ల లో మార్పు కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ లలో ఉన్న రౌడీ షీట్లు గల వ్యక్తులతో రౌడీ మేళ నిర్వహించడం జరిగిందన్నారు. రౌడీయిజానికి ప్రోత్సాహమిచ్చే ఎలాంటి చర్యలకూ జిల్లాలో చోటులేదని స్పష్టం చేశారు. రౌడీ షీట్లు ఉండి మరలా నేరాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, హింసాత్మక చర్యలు చేయడం లాంటి నేరాలను పూర్తిగా మానుకోవాలని సూచించారు. కేవలం మంచి ప్రవర్తన కనబరిచిన వారి రౌడీషీట్లు మాత్రమే తొలగించడం జరుగుతుందని తెలిపారు. నేరరహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. సాధారణ జీవితం గడుపుతూ, ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకుండా పోలీసు రికార్డ్స్, రౌడీ షీట్స్ రివ్యూ కమిటీ నివేదిక ప్రకారం మంచి ప్రవర్తన కలిగి ఉన్న 13 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్లు తొలగించినట్లు ఎస్పీ ఈ సంధర్భంగా వెల్లడించారు. వీరు భవిష్యత్తులోకూడా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తమ కుటుంభ సభ్యులతో ప్రశాంతంగా జీవించాలన్నది తమ ఉద్దేశం అని తెలియజేశారు. ఏదైనా నేరం జరిగినప్పుడు పోలీసులకు సమాచారాన్ని అందించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని సూచించారు. ఈ 13 మందిలో వచ్చిన మార్పు ఇతరులు కూడా చూసి సత్ ప్రవర్తన కలిగి 10 సం, లు ఎలాంటి కేసులు లేకుండా ఉంటే నిష్పక్షపాత విచారణతో, రౌడీ షీట్స్ రివ్యూ చేయడానికి ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల కమిటీ నివేదిక ప్రకారం వారి షీట్స్ కూడా తొలగిస్తామని తెలిపారు. రౌడీ షీట్లు ఉండి మరలా నేరాలకు పాల్పడుతున్న వారి కేసులను స్వయంగా పర్యవేక్షిస్తూ, న్యాయస్థానాల్లో వాటికి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి, రౌడీయిజం, హత్యలు, హత్యాయత్నాలు, కొట్లాటలు, గొడవలు మొదలైన అసాంఘిక కార్యకలాపాల్లో తిరిగి పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుంది. అలాగే సోషల్ మీడియాలో కత్తులతో ఫొటోలు పోస్ట్ చేయడం, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం, భయభ్రాంతులకు లోనయ్యేలా చేసే చర్యలు చేస్తే సహించేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, డిఎస్పీలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, డిసిఆర్బి సిఐ మురళి, సిఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొడుకును హత్యచేసిన తండ్రి



**కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి మే 20** కామారెడ్డి జిల్లా లింగాపూర్ లో కొడుకును తండ్రి హత్య చేసిన విషయం తెలిసిందే. గ్రామానికి చెందిన నిఖిల్ (24) మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో తరచూ తల్లిదండ్రులతో గొడవ పడేవాడు. ఆదివారం రాత్రి కూడా తండ్రి భాస్కర్ నిఖిల్ గొడవ పడ్డాడు. ఈక్రమంలో సహనం కోల్పోయిన భాస్కర్ కొడుకు తలపై రాడ్డుతో కొట్టాడు. నిఖిల్ ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## కామారెడ్డి పట్టణంలో రెండిళ్లలో దొంగతనం



**కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి మే 20** కామారెడ్డి పట్టణంలోని కల్కినగర్ లో మున్సిపల్ ఉద్యోగి నీళ్ల సాయినాథ్ ఈ నెల 18న రాత్రి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో దైవదర్శనానికి వెళ్ళాడు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూస్తే తాళాన్ని బ్రేక్ చేసి ఇంట్లో ఉన్న రెండు బంగారు నెక్లెస్లు నగదు దొంగతనం చేసారని, అలాగే పై పోర్షన్ లో ఉన్న పెంటయ్య ఇంట్లో సైతం దొంగలు పడ్డారని ఫిర్యాదు రాగా, కేసు నమోదు చేసి దొంగల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థులకు అభినందించిన ఆగ్రో చైర్మన్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 20.** మంగళవారం బీర్కూర్ మండలంలో పదవతరగతి లో ప్రతిభ కనబర్చిన మున్నూరు కాపు విద్యార్థులకు అభినందించిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఈ కార్యక్రమములో విజయ్ ప్రకాష్ , జయ ప్రదీప్ ,గుడాల నగేష్ , సత్యనారాయణ , మహేష్ , కొట్టం గంగాధర్ , శంకర్ ,నర్సింలు ,గంగాధర్ ,మేకల విట్టల్ , తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల్లో సివిల్ సప్లై అధికారి తనిఖీ



**రాజంపేట (బిక్కనూర్) మే 20 (ప్రజా జ్యోతి)** బిక్కనూరులోని పలు రైస్ మిల్లులను జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ, ధాన్యం లారీల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రైస్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో సివిల్ సప్లై డీఎం రాజేందర్, తహశీల్దార్ శివప్రసాద్ ఆయనతో పాటు ఉన్నారు.

## శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 20:** కామారెడ్డి కల్కి నగర్ లో గల శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది



ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని, నేటి అన్నప్రసాదాని కి దాతగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముందుకు రావడం జరిగిందని, వారికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఎర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, సంతోష్, వినోద్, స్వరూపలు పాల్గొనడం జరిగింది.

# పంట మార్పిడి వల్ల అధిక లాభాలు

## -అన్నదాతల అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

అందోలు, (ప్రజా జ్యోతి):
పంట మార్పిడి వల్ల అధిక లాభాలు గడించవచ్చని, భూమి సారాన్ని కోల్పోకుండా సమతుల్యతను కాపాడవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్ సూచించారు. ఏరువాక కేంద్రం సంగుపేట్ మరియు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల కంది వారి ఆధ్వర్యంలో అందోల్ మండలం కొట్టాల గ్రామంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – అన్నదాతల అవగాహన కారక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం వల్ల సాగు ఖర్చును తగ్గించవచ్చు, అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు. పంట మార్పిడి వల్ల అధిక లాభాలు గడించవచ్చు అని, చిరుధాన్యాల సాగు వల్ల విలువ ఆధారిత ఉత్పత్తులు చేయడం ద్వారా రైతుకు అదనపు లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త (కోఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ.. రైతులు పంట అవసరాల నిమిత్తము దుకాణాల నుండి రైతులు కొనుగోలు చేసే మందులకు రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలని, తద్వారా కష్ట కాలములో నష్ట పరిహారాన్ని పొందవచ్చు అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని రైతులకు సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు జోగిపేట డివిజన్ జి. రమాదేవి మేలైన మెలకువలు పంట యాజమాన్యంలో పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందుటకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హెచ్. శ్రీహరి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, తుడుం యాదయ్య, మాసానిపల్లి అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీకాంత్,



వ్యవసాయ విద్యార్థులు, గ్రామ రైతులు, ఏరువాక కేంద్రం వైపి-1 ఎస్.శ్రీకాంత్, కె.ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతాం

## సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ధ్యేయం

## పిసీసీ కార్యదర్శి, సెగ్మెంట్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం (ప్రజాజ్యోతి)
అందరికీ సమాన అవకాశాలు కల్పించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం కొల్చారం బస్టాండ్ వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫంక్షన్ హాల్లో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల దరఖాస్తులను స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల ఇంచార్జ్ వరప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం ఉద్దేశించి ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, వర ప్రసాద్ లు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోపు పార్టీ గ్రామ కమిటీ, మండల కమిటీలను వేసుకొని కింది స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ దఫానే కాదు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలకు తావు లేదని, నాయకుల మధ్య సమన్వయ లోపంతో చిన్న, చిన్న మనస్పర్థలు ఉ ంటే కూర్చుండబెట్టి మాట్లాడి అందరినీ సమన్వయం చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే బిజెపి పార్టీయే డేంజర్ అని మతం పేరుతో యువకుల మనసులను కలుషితం చేస్తూ, బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, 500 కే గ్యాస్ సిలిండర్, ఇంటింటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, వ్యవసాయ బోర్లకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పేదలకు సన్న బియ్యం, భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి రైతులకు న్యాయం చేయడం జరుగుతుంద న్నారు. బిజెపి పార్టీ గో మాంసం



విక్రయించే సంస్థతో ఎలక్ట్రోరల్ బాండ్ రూపంలో ఎన్నికల కోసం డబ్బులు తీసుకుందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చేసాం, 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానాలు ఆమోదించి ఢిల్లీకి పంపించడం జరిగిందని, అయిన బిజెపి నుంచి ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. ఆ తర్వాత మండలంలోని అన్ని గ్రామాల చెందిన ముఖ్య నాయకులు గ్రామ కమిటీ అధ్యక్ష పదవులకు ఎన్నికల ఇన్చార్జిలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, కొల్చారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు చందాపురం సావిత్రి రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పైతర అనిల్, ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మన్నె రాములు, గంపల లక్ష్మయ్య, అంజా గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, గొండ కృష్ణ, అక్రమ్, శేఖర్, బాలరాజ్, సుధాకర్, గోవర్ధన్,అనిల్, పాండు నాయక్, ఆగం గౌడ్, జోగిపేట విటల్ గౌడ్, కుమార్ గౌడ్, వడ్ల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## బోధనతో విద్యార్థులను ఆకట్టుకోవాలి

### -ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్: మే 20(ప్రజాజ్యోతి)
ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు అర్థవంతమైన భోజన చేసి




ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను సైతం ఆకట్టుకోవాలని జగదేవపూర్ మండల విద్యాధికారి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం జగదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుంటూ విద్యార్థులకు కృత్యాచార పద్ధతిలో భోజన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలో మార్పులు చేసుకుంటూ నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణ కార్యక్రమాలను సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు శ్రీనివాస్, స్వామి, ఎమ్మార్పీలు నేతి శంకర్, భాస్కర్, భగవాన్ రెడ్డి, కృష్ణ, బి శివ ప్రసాద్, మౌనిక తదితరులు ఉన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న శ్రీనివాస్

జగదేవపూర్: మే 20(ప్రజాజ్యోతి)
మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారుడు పన్నీరు శ్రీనివాస్ కు సాంఘిక సంక్షేమ



శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మానీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డును మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ సామాజిక అంశాలపై గత 25 సంవత్సరాలుగా కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడిగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే సారధిగా కళాకారునిగా ప్రజలను చైతన్యవంతులను చేసే విభాగంలో దళితరత్న అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టగల్ల సంజీవ, రత్నం, శంకర్, కనకరాజు, సంజీవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

## -కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

జగదేవపూర్: మే 20(ప్రజాజ్యోతి)
నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసి కనీస వేతనం 26వేల రూపాయలు



ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసిల్దార్ రఘువీరా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకురావడం విడ్డూరమని పేర్కొన్నారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్న వాపోయారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ముందుకు తెచ్చిందని వీటికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదని వివరించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉ ద్యోగాలు కల్పిస్తామన్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ పని చేయకపోగా ఉన్న ఉద్యోగాలకు ముప్పు తెస్తుందని చెప్పారు. పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు కన్సల్టెంట్ ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ అప్రెంటిసిల పేరుతో తాత్కాలిక ఉ ద్యోగాలను ముందుకు తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి కనీసం 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 రూపాయలు కూలీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు లోకుల నర్సింలు, లింగాల యాదయ్య, కనకమ్మ, గొల్లపల్లి కిష్టయ్య, గొల్లపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగదేవపూర్: మే 20(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండలంలో చాట్లపల్లి గ్రామానికి చెందిన బోగర్ల కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందింది. అనంతరం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా రూ 30 వేల చెక్కు ముంజూరు కాగా మంగళవారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి చేతుల మీదుగా బాదితురాలు భర్త ఈదులుకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కావ్య దర్గయ్య, నాయకుడు అఫ్జల్ ఖాన్ పాల్గొన్నారు.



## జిల్లా ఋతు ప్రేమ హెల్త్ సొసైటీ సాకారంతో.. మహిళల ఆరోగ్య సంక్షేమంపై అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

### ఉచిత మెంస్ట్రూవెల్ కప్స్ పంపిణీ

హుస్నాబాద్, మే 20 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో మంగళవారం హుస్నాబాద్ పట్టణ మహిళల ఆరోగ్య సంక్షేమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా ఋతు ప్రేమ హెల్త్ సొసైటీ సాకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ మహిళా సంఘాల మహిళలకు నెలసరి క్రమంలో భాగంగా ఉపయోగించే ప్యాడ్స్ వలన కలిగే అనార్థాల గురించి తెలియజేస్తూ మెంస్ట్రూవెల్ కప్స్ వాడకం, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన సదస్సు నందు వివరంగా తెలియచేయడం జరిగింది. ప్రతి ఒక్క మహిళ తప్పనిసరిగా ఉపయోగించి ఇంకొకరికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు.
అనంతరం అడిషనల్ కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు ఉచిత మెంస్ట్రూవెల్ కప్స్ ను పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, సిడిపిఓ సౌమ్య, మెడికల్ ఆఫీసర్ మైమున, మెప్మా ఎడిఎంసి సంతోషి, పంచాయతీ కార్యదర్శి మాధవి, తాజా మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు చైర్మన్ ఆకుల రజిత, నళినీ దేవి, ఆర్పి లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు గేదె మృతి రైతుకు రూ.లక్ష నష్టం

### సంజీవనరావుపేట గ్రామంలో ఘటన

నారాయణఖేడ్: మండలంలోని సంజీవనరావుపేట గ్రామంలో పిడుగుపాటు కారణంగా ఓ నిరుపేద రైతుకు చెందిన గేదె



మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. గ్రామానికి చెందిన సట్టి నరసయ్య తన గేదెను పొలంలో ఉన్న చెట్టు కింద కట్టివేసి పనుల్లో ఉండగా, ఆకస్మికంగా పిడుగు పడింది. ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష విలువ గల గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పాల ఉత్పత్తి ఆధారంగా జీవనం సాగిస్తున్న నరసయ్యకు ఇది తీరని నష్టం అని గ్రామస్తులు చెబుతున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న నరసయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తగిన నష్ట పరిహారం ఇవ్వాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు సంపూర్ణ,గుణాత్మక విద్యను అందించాలి

### మండల విద్యాధికారి కే.బుచ్యా నాయక్

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 20:
గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సంపూర్ణ గుణాత్మక విద్యను అందించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాధికారి కే,బుచ్యా నాయక్ సూచించారు.తెలంగాణ ప్రభుత్వ



విద్యాశాఖ ఆదేశాలనుసారం మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఐదు రోజులు పాటు ఎఫ్ ఎల్ ఎన్ అదేవిధంగా బిల్డింగ్ కెపాసిటీ వృత్యంతర శిక్షణ తరగతులను ఎస్జిటి ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 2025-2026 సంవత్సరం వరకు పాఠశాల విద్యార్థుల ప్రవేశాలు,విద్యార్థులకు సంపూర్ణ గుణాత్మక విద్యను అందించి సామర్థ్యం గల విద్యార్థులను తయారు చేయాలని మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్ సూచించారు.మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల ప్రభుత్వ పాఠశాలలో ఈ శిక్షణ తరగతులు ఈరోజు నుండి 24వ తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం విధంగా వచ్చే సంవత్సరం కూడా విద్యార్థులకు చక్కని బోధన అందించేందుకు ఉపాధ్యాయ సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు,ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ లు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానపత్రిక అందజేసిన శివకుమార్ గౌడ్

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 20:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో నెలకొల్పిన శ్రీ గురు పీఠంలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో జూన్ ఐదవ తేదీన దివ్య మూర్తులు దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ శిరిడి సాయి బాబా,విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు శ్రీ గురు పీఠం చారిటబుల్



ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్,ఆహ్వాన పత్రిక అందజేసి విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు తప్పకుండా ఈ మహోన్నత కార్యక్రమానికి హాజరవుతానని అన్నట్లు, శివకుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,చంద్ర గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వై రమణ గౌడ్,ఎంపీపీ మాజీ ఉ పాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌరె వెంకటరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటి కొండ రాజశేఖర్ గౌడ్,నాయకులు ఆకుల శ్రీనివాస్,ప్రశాంత్ గౌడ్.తదితరులు ఉ న్నారు.

## రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోలుపై ఆర్డీవో సమీక్ష

వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 20.
వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో జయచంద్ర రెడ్డి సందర్శించి రైస్ మిల్ యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్మిల్లులకు తరలించాలన్నారు.కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ రాదని సంబంధిత సిబ్బందికి సూచించారు. వర్షానికి వడ్లు తడవకుండాచర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రంలో అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారులు మరియు రైస్ మిల్ యజమానియానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు లక్ష్మి,ఆర్ఐ నర్సింగ్, రైస్ మిల్ యాజమాన్యం మరియు రైతులు పాల్గొన్నారు.

## అరులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**యాలాల్ మే 20 ప్రజా జ్యోతి :** యాలాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 75 మంది లబ్ధిదారులకు రూ.75,08,700/-విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేదింటి ఆడబిడ్డలకు భరోసా అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి యలల్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు అమృతప్ప అక్బర్ బాబా హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అధికారులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసాలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి తో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మెషిన్లను పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.ఇంట్లోనే మైనారిటీ మహిళలకు ఉపాధి కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీకాంత్,శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,పద్మారావు,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణాలతో సురక్షితమైన ప్రయాణము, ముంపు తీవ్రత తగ్గుముఖం

– బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 20(ప్రజా జ్యోతి) :** 132 – జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్-2 కాలనీలో నూతనంగా నిర్మించిన కల్వర్టును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాలనీలలో అకాల వర్షాలతో ముంపుకు గురవడాన్ని తగ్గిస్తూ సురక్షితమైన ప్రయాణం కోసం కాలువలలో రిటర్నింగ్ వాల్ నిర్మాణంతోపాటు కలవట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రజల రక్షణ సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని అన్నారు. రిటర్నింగ్ వాల్, కల్వర్టుల నిర్మాణంతో కుత్బుల్లాపూర్ ను మురుగునీరు రహిత నియోజకవర్గంవైపుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కుంట వేణు, ఆటో బలరాం, నారాయణ, డీజే రమేష్, సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి, లక్ష్మణా చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్షపతి, వెంకన్న హిల్స్-2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జయం చారి, ఉపాధ్యక్షులు ఏ.ఎల్. నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, కోశాధికారి రాజేందర్, సభ్యులు శ్రీనివాస్, పిచ్చయ్య, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన్న, ఫణి, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

– సిఐటియు ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని నిరసన ర్యాలీ




**చేవెళ్ల మే 20(ప్రజా జ్యోతి) :** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటిఏ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం సిఐటియు చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నదని మండిపడ్డారు. గత 100 సంవత్సరాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ముందుకు తెచ్చిందని అన్నారు. 2025 -26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శంకర్పల్లి మండల కన్వీనర్ మల్లేష్, షాబాద్ మండల కన్వీనర్ నరసింహ, గ్రామ పంచాయతీ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షుడు దుద్దాగు నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల కార్యదర్శి నరసింహ, నాలుగు మండలాల అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు, అంగన్వాడి టీచర్లు ఆయమ్మలు, మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించాలి

– శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలు తరగతి గదిలో అమలు చేయాలి

– తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూర్ మే 20 ప్రజాజ్యోతి :** వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 5రోజు శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ2025-2026 విద్యా సంవత్సరం వచ్చే నెల జూన్ మాసం నుండి మొదలు కానుండడంతో ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పాఠశాలలను దేవాలయాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రతి పాఠశాల ఓ అందమైనదిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పైన ఉందన్నారు. ఇట్టి శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులకు వృత్తి, నైపుణ్యాలను పెంపొందించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న అన్ని అంశాలను విద్యార్థులకు తరగతి గదుల్లో బోధించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలపై ప్రజలకు పూర్తి నమ్మకం ఏర్పడే విధంగా పని చేయాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని అధునాతన పద్ధతుల ద్వారా విద్యార్థులకు నైపుణ్యత పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు.ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలను ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, రామ్ నర్సిరెడ్డి,,నాగప్ప, జైపాల్ రెడ్డి బాబ్యా నాయక్, రాంచందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరినకోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ రేణుక ఎల్లమ్మ మాత



**తాండూర్ మే 20 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులు మంగళవారం రోజు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తాండూరు



ప్రాంతంతో పాటు సమీపంలోని కర్ణాటక రాష్ట్రానికి చెందిన అనేకమంది భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకునేందుకు తరలివచ్చారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలు ప్రతి ఏటా ఎంతో వైభవంగా జరుగుతాయని అక్కడి భక్తులు చెప్తున్నారు.

జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు మేకలు, కోళ్లు

### మొక్కులు తీర్చుకున్న భక్తులు

సమర్పించడమే కాకుండా, వేప చీర ధరించి బోనమెత్తి ప్రదక్షిణలు నిర్వహించారు వచ్చే నెల జూన్ 11 వరకు కొనసాగే ఈ జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం, శుక్రవారం శనివారం, అమావాస్య, పౌర్ణమి రోజులలో భక్తులు భారీ ఎత్తున తరలివస్తారని స్థానికులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్, కమిటీ సభ్యులుబి రాజు, లాలయ్య, ఎల్ లాల్య నాయక్, శాంతప్ప,లక్ష్మి, ఈశ్వరమ్మల సమక్షంలో అన్ని చర్యలు చేపట్టడంతో ఆ ప్రాంతమంతా ప్రశాంతవంతమైన వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు రాత్రి వేళ ఆలయంలో ఉండేందుకు ఆశ్రమాలు సైతం ఉండడంతో ఇక్కడే ఉంటున్నారు.

## రిలే నిరాహార దీక్ష చేపట్టిన భూ నిర్వాసితులు




**కొడంగల్ మే 20 ప్రజా జోతి :** కొడంగల్ నియోజకవర్గం, అప్పయి పల్లి గ్రామంలో 19 సర్వేనెంబర్ దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రైతులుజ కొడంగల్ అభివృద్ధి పేరుతో మెడికల్ మరియు వెటర్న రి కళాశాల కోసం 19 సర్వే నంబర్ భూములు తీసుకొని ఇస్తామన్నా నష్టపరిహారం పూర్తిగా ఇవ్వకుండా, కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు, దళారు కుమ్మక్కై ఎటువంటి భూములు లేని,రికార్డులో లేని కాంగ్రెస్ కార్యకర్తలకు 90 లక్షల నుండి కోటి రూపాయల వరకు దొంగలు, దోపిడీదారులకు డబ్బులు ఇచ్చి నిజమైన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా పోలీసులను పెట్టి భూములు గుంజుకోవడం ప్రజా ప్రభుత్వమా, రైతు ప్రభుత్వమా?అని ప్రశ్నించిన 19 సర్వే నంబర్ రైతులు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్,అంగ్గనూరు మల్లేష్, పిల్లికండ్ల ఆశమ్మ,దుబ్బ బసప్ప, అమృతప్ప, శేఖర్ మాట్లాడుతూ ఈ దోపిడీకి పాల్పడ్డ దొంగలను వెంటనే గుర్తించి వారి నుండి డబ్బులు రికవరీ చేసి ఈ ఘటనకు పాల్పడిన దొంగలను, అధికారులను గుర్తించి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఈ 19 సర్వే నంబర్ భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో ఒక ఎకరాకి 125 చదరపు గజాల ఫ్లాట్, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం,ఇందిరమ్మ ఇల్లు, రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం లేనియెడల రైతులందరితో కలిసి ఇక్కడ జరిగిన దోపిడిని ఉన్నత న్యాయస్థానంలో ప్రజల్లోకి తీసుకెళ్లి మీ దోపిడీ ఎండ కడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరసప్ప, రాములు గౌడ్, సావిత్రమ్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయండి

### మండల డిప్యూటీ తహసిల్దార్‌కు మెమోరండం అందజేత

**కొడంగల్ మే 20 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ వరి కోతలు కోసి నెల రోజులవుతున్న వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు వరి ధాన్యం కల్లాల దగ్గర రోడ్లపై పెట్టుకున్నారని వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ అన్నారు, కొడంగల్ లోని మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని మండల డిప్యూటీ తహసిల్దార్ బండారి శ్రీనివాస్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యాన్ని నెల రోజుల నుండి కల్లాలలో పెట్టుకుని నెల రోజులు అయితే పంటలు వేసే సమయం దగ్గర వస్తున్న పంట పొలాలు చదును చేయకుండా వరి ధాన్యం దగ్గరనే కాపల ఉండవలసి వస్తుందని అన్నారు, ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లిన ఖాళీ చేసేందుకు మూడు నాలుగు రోజుల సమయం పడుతుందని ట్రాక్టర్లకు కిరాయి చెల్లించాలంటే రైతులకు భారంగా మారుతుందన్నారు, అమాలీలకు ఒక బస్తాకు ఏడు రూపాయల చొప్పున అదనంగా డబ్బులు ఇస్తూ రైస్ మిల్ల ర్లు ఒక బస్తకు మూడు నుంచి ఐదు కిలోల వరి ధాన్యం తీస్తున్నారన్నారు, మిల్లర్లను మూడు నుంచి ఐదు కిలోలు



ఎందుకు తీస్తున్నారని రైతులు అడిగితే వరి ధాన్యం కొనుగోలు చేయమని రైతులను భయపెడుతున్నారన్నారు, బయట దళారులకు అమ్మితే మిగిలేది ఏముందదని అమ్మిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా మోసం చేసే పరిస్థితి ఉందన్నారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్మితే బోనస్ వస్తుందని డబ్బులు వస్తాయి నమ్మకం ఉంటుందని రైతులు ఆశతో ఎదురు చూస్తుంటే కొనుగోలు కేంద్రాలలో మాత్రం కొనుగోలు చేయక లారీలు రాక రైతులు వరి ధాన్యం దగ్గర పడిగాపులు కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు, వరి పంట చేతికి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు ప్రతిరోజు వర్షం పడుతున్న రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, మొగిలి అనంతయ్య, బాబ్య నాయక్, బి.ప్రవీణ్, నర్సింలు, రాజు నాయక్, పాండ్యా నాయక్ తదితారులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా అగ్ని ప్రమాద ఘటనపై సీఎం విచారణ జరపాలి

– ఒకే కుటుంబంలో 17 మంది చనిపోవడం చాలా బాధాకరం

– ఫైర్ సిబ్బంది, అంబులెన్స్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉండాలి

– ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

–బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్

– పాతబస్తీ గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభ హాజరై నివాళులర్పించిన బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్

**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** నిష్పక్షపాతంగా అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇటీవల పాతబస్తీ గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభకు మంగళవారం రంగారెడ్డి జిల్లా రామచంద్ర నగర్ ఉప్పరపల్లిలోని నిర్వహించిన సంతాప సభ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన బిజెపి ఎంపీలు





ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ చార్మినార్ గుల్జర్ హౌస్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి ఒకే కుటుంబానికి చెందిన 17 మంది చనిపోవడం యావత్ సమాజాన్ని కలచివేసింది అన్నారు. అగ్నిప్రమాదం ఏ సమయంలో జరిగింది ఎన్ని గంటలకు వెళ్ళింది ఏ టైం వరకు రిస్క్యూ సిబ్బంది వచ్చారు అనే దానిపై ముఖ్యమంత్రి రాజకీయాలకు వివక్షతకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విచారణ జలపాలని డిమాండ్ చేశారు. చార్మినార్ బేగంబజార్ ఓల్డ్ సిటీలో నిర్మాణాలు ఎప్పుడూ కట్టినవి కాబట్టి ఇలాంటి ఘటనలు మళ్లీమళ్లీ జరగకుండా ఉండాలంటే ఓ సమగ్ర మైన ప్రణాళిక చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని ఎసెట్ చేసి ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఫైర్ డిపార్ట్మెంట్ వైద్య సిబ్బందిని 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఇలాంటి ఘటనలు దుఃఖాలు మరొకరికి రాకూడదు అంటే ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని కోరారు. మృతి చెందిన ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– శిక్షణ కార్యక్రమం విద్యార్థుల ప్రగతికి విద్యా సామర్థ్యాల సాధనకు దోహదం

– మండల విద్యాధికారి ఎం.గోపాల్



**పరిగి, మే 20 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఎంతో అవసరమని మండల విద్యాధికారి ఎం గోపాల్ అన్నారు. ఈ శిక్షణ విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యా ప్రగతికి సామర్థ్యల సాధన కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యాశాఖ నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను మంగళవారం జెడ్పిహెచ్ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో మండల విద్యాధికారి, కోర్స్ డైరెక్టర్ ఎం గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎం గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులకు హాజరై తెలుగు, ఇంగ్లీషు, గణితము, పరిసరాల విజ్ఞానము తోపాటు పాఠశాలల నిర్వహణకు సంబంధించిన సామర్థ్యాలను ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశ నిర్వహణ, పాఠశాలలలో గ్రంథాలయాల నిర్మాణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొదలు అంశాల పై అవగాహన కొరకు ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని పాఠశాలలలో విద్యాభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి, నాణ్యమైన గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులందరూ కృషి చేసిన వారవుతారని తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఎండి ఉస్మాన్ అలీ, శ్రీమతి వీణ, వెంకట్ ప్రసాద్ , నరేందర్ రెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్, స్వప్న, రమేష్ , ఎమ్మార్పీ సిబ్బంది మోహన్ బాబు, సీఆర్పీలు చంద్రశేఖర్, శ్రీనివాస్, బాహూ సింగ్, శ్రీశైలం పాల్గొన్నారు.

## 85 లక్షల వ్యయంతో నిర్మించిన వెంకన్నహిల్స్-ప్రశాంత్ నగర్ బ్రిడ్జ్‌ని ప్రారంభం

– 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 20(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో నూతనంగా 85 లక్షల రూ.ల వ్యయంతో నిర్మించిన వెంకన్న హిల్స్-ప్రశాంత్ నగర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి బ్రిడ్జ్ ని ప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,వెంకన్న హిల్స్ ఫేస్-1/2 అధ్యక్షులు గొల్ల శ్రీను, జయం చారీ,పరమ కృష్ణ నాయుడు, ఎ. ఎల్. నాయుడు, సుభాష్,రాజేంద్రన్, మోహన్ రెడ్డి, నారాయణ రావు, శ్రీనివాస్,మురళి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లేశ్వర్ రావు, ఆంజనేయులు, కృష్ణ మూర్తి, ప్రసాద్ రావు,గణేష్ గౌడ్, పుల్లారెడ్డి, కొండల్ రావు,రామ్మోహన్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి,నార్లకాంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు,మహేష్, శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్ష శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,మే 20, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ ఐఎంఏ భవన్ లో జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వైద్యులచే మే 28 వ తేదీన నిర్వహించే ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా.హేమంత్,ప్రధాన కార్యదర్శి డా.శ్రీనివాస్, ట్రెజరర్ డా.సుధీర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 సెలెక్షన్ సమ్మర్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,మే 20, (ప్రజాజ్యోతి)
జగిత్యాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్ 19 సెలెక్షన్ లో భాగంగా సమ్మర్ క్యాంపు ను



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెట్టబట్టి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చుక్క నవీన్,జిల్లా క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ జలపతి,రౌతు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి లక్కీ డిప్ విజేతలకు సత్కారం


జగిత్యాల టౌన్,మే 20, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలో యల్ వి ర్ షాపింగ్ మాల్ లో నిర్వహిస్తున్న మహాలక్ష్మి లక్కీ డిప్ లో విజేత మహిళలకు కిరీటంతో సత్కరించి పట్టు చీరలు అందజేసి



సన్మానించారు.జగిత్యాల పట్టణంలో సకుటుంబ వస్త్ర ప్రపంచంలో సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ లని ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెచ్చి కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్న యల్ వి ర్ షాపింగ్ మాల్ లో ఈ నెల మే 1వ తేది నుండి 15 వ తేదీ వరకు షాపింగ్ చేసిన మహిళామణులకు మాల్ యాజమాన్యం మహాలక్ష్మి లక్కీ డ్రా డిప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈనెల 1 నుండి 15 వ తేదీ లోపు షాపింగ్ చేసి లక్కీ డిప్ లో రోజుకొక పట్టు చీరను గెలుపొందిన సుమారు 15 మంది మహిళలకి యల్ వి ర్ షాపింగ్ మాల్ నిర్వాహకులు కిరీటంతో సత్కరించి పట్టు చీరలను అందజేశారు.పట్టు చీరలు గెలుచుకున్న శైలజ రజిత నేహా తిరుమల అస్మిత ఈశ్వరి రంజిత మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ యల్ వి ర్ షాపింగ్ మాల్ వారికి కృతజ్ఞతలు

## జమ్మికుంట పట్టణ సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

జమ్మికుంట, మే20( ప్రజాజ్యోతి ):




జమ్మికుంట పట్టణ నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ గౌడ్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో పాటు బీజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడే విషయంలో బిజెపి కార్యకర్తలు పోలీసులకు చేదోడు వాదోడుగా ఉంటారని తెలిపారు. గతంలో పనిచేసిన అధికారుల కంటే కూడా ఇప్పుడు వచ్చిన సిఐ రామకృష్ణ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కరించటంలో ముందుంటారని, జమ్మికుంటకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేస్తాడనే ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరే రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజకుమార్, అప్పం మధు యాదవ్, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, ఇటిక్యాల స్వరూప, తోడి రవిచంద్ర రెడ్డి, ఎద్దుల పురం పత్తి జనార్దన్ రెడ్డి, అశోక్, రావుల శ్రీనివాస్, గిరవేణి విజేందర్, ఠాగూర్ రాకేష్, మోడె%శీ% రాజు, బల్సుకురి రాజేష్, ముకుందం సుధాకర్, శ్రీవర్తి అఖిల, పోలు వెంకటేష్, మంచాల రాంబాబు, మురికి మహేష్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, సిరియాల విజయ్,తదితరులు పాల్గొన్నారు...

# జగిత్యాలలో నేను చేసిన అభివృద్ధిని చూసి రెండవసారి నన్ను గెలిపించారు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### జీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యే.. మూడు సార్లు ఎంపీ గా ఓటమి

జగిత్యాల టౌన్ మే 20 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ లో అత్యధికంగా ఓటమి పాలైనది జీవన్ రెడ్డి.గాంధీ భవన్ లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నాడు. అని అన్నారు. జగిత్యాల అంటేనే నేను అని జీవన్ రెడ్డి అనుకుంటే గతం లో పని చేసిన ఎమ్మెల్యేలు. నేను ఏమి చేయలేదా. రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించాను. అన్నారు.మమ్ములను భూస్వాములు అని సంబోధిస్తున్నారు. మేం ఏ అరాచకాలు చేయలేదు. మేము ఎవ్వరిని దోచుకోలేదు మమ్మల్ని ఎవరూ చంపలేదు. మేం ఊరు విడిచి వెళ్ళలేదు. అన్నారు మీడియా ముఖంగా శ్రీనన్న కొడుకు బిజెపి అభ్యర్థి అరవింద్ కు ఓటు వేయాలని చెప్పలేదా.2014 లో నైతికంగా గెలుపు నాదే. ఏ నాడు అధికారం కోసం పాకులడలేదు. అప్పుడు జీవనరెడ్డి ఇదే చివరి సారి అని చేపితే గెలిపించారు. మల్లి 2018 లో ప్రజలు నన్ను కుటుంబ సభ్యుడిగా అనుకుని భారీ మెజార్టీ తో



గెలిపించారు. జెఎన్టీయూ నాచుపల్లి గుట్టలో. న్యాక్ టిఆర్ నగర్ గుట్టల్లో పెట్టిండ్లు.అక్కడ సరైన రోడ్లు కూడా లేవు.నేను కాపాడిన అని చెబుతున్నారు.. భూములు ఏం కాపాడారో చెప్పాలి.నేను సేవ చేసే కుటుంబం నుండి వచ్చాను. ఎవరు ఏ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డి ని ఓడగొట్టారు. నన్ను గెలిపించారు.
జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియా లో అనుచిత వాక్యాలు చేస్తున్నారు.నేను అలాంటివి సహించను.సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ప్రజలు ఒప్పుకోరు.అని కొనియాడారు
ఎమ్మెల్యే గా ఓడిపోయిన కూడా ఎంపీ ఎన్నికల్లో ఓటమి పాలైనారు. రాష్ట్రదేశ అభివృద్ధికి సలహాలు ఇవ్వండి. హుందా తనం కోల్పోవద్దు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో కొలుగూరు దామోదర్ రావు,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,గుర్రాల రాజేందర్ రెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి,గోలి శ్రీనివాస్,కోల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి, ముస్కు నారాయణ రెడ్డి,సొల్లు సురేందర్,దాసరి ప్రవీణ్,అల్లె గంగాసాగర్,క్యాదసు నవీన్,ములసపు మహేష్,శ్రీరామ్ భిక్షపతి,శరత్ రావు,ముకీద్,వంశీ బాబు,అజాజ్, ,శ్రీనివాస్,రవిశంకర్,శేఖర్,శ్రీకాంత్,అంజన్న,అంజి రెడ్డి, ఎజాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పవర్ రద్దు అయిన సర్పంచ్ ఎవరైనా ఉన్నారంటే అది మీరే

### మీ పైన స్వయాన మీ వైఎస్ చైర్మెన్ ఏ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది

### లక్ష్మణ్ కుమార్ ఫ్యామిలి మెంబర్ పైన యువకులను రెచ్చగొట్టి దాడికి పాల్పడింది మీ పార్టీకి చెందిన వాళ్లు కాదా

### మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం

ధర్మపురి (మే 20)ప్రజా జ్యోతి :
ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మీడియా సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘన బట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, వేముల నాగలక్ష్మి లు మాట్లాడుతు ఇటీవల ఏర్పాటు చేసిన పార్టీ మీడియా సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రాజు చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి,లేదా రాజు క్షమాపణ చెప్పలీ అని బి ఆర్ యస్ పార్టీ నాయకులు చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని,గడిచిన ఏడాది కాలంలో మేము అధికారంలో ఉన్నప్పటికీ బి ఆర్ యస్ ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ ప్రకారం ఇవ్వాల్సిన గౌరవం మేము ఇస్తున్నాం,మీరు అధికారంలో ఉన్నప్పుడు మా పార్టీ ప్రజాప్రతినిధులకు ఇచ్చిన గౌరవం మాకు తెలుసనీ,బి ఆర్ యస్ నాయకులకు భగీరథ కాంట్రాక్టలకు మధ్య పొంతన లేక ధర్మపురి ప్రాంత ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడటం జరుగుతుందనీ,ధర్మపురి ప్రజానీకానికి ఏదో ఒకటి చేయాలనే తపన ఉండేది ఎమ్మెల్యే కనీ,కళ్యాణ లక్ష్మీ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, యల్ వో సి లు గాని పార్టిలకు అతీతంగా మేము ఇవ్వడం



జరుగుతుందని,రోడ్డు వైడింగ్ పై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని,మొదట పనులు ప్రారంభించక ముందు దాని పైన చర్చ జరిపి దాన్ని ఆచరణలో ముందుకు వెళ్ళాలనీ,కానీ అదేమి లేకుండా ఇష్టానుసారంగా పనులునడిపించారని,మీరు రోడ్డు వెడల్పులో అరాచకాలకు పాల్పడినప్పుడే మేము వ్యతిరేకించడం జరిగిందని,మేమే రాజులం మాదే నడవాలి అన్న ధోరణిలో ముందుకు వెళ్లడం లేదనీ,2009 నుండి ఓడిన గెలిచిన ప్రజల మధ్య ఉన్న వ్యక్తి మా ఎమ్మెల్యే అనీ,మేము వచ్చి కేవలం 15 మాసాలు మాత్రమే అయిందనీ మాకు టైం ఇస్తే ధర్మపురి రూపు రేఖలు మార్చి చేసి చూపిస్తామనీ,ఎంపీ ఎన్నికల్లో ఓట్లు తక్కువ వచ్చాయన్న విషయం వాస్తవం అది ప్రజల తీర్పు మేము దాన్ని స్వాగతిస్తున్నాం,మీరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం అభ్యర్థిని కూడా నిలబెట్టలేదు,కేవలం నాకు ఓట్లు వేసిన వారికి మాత్రమే ఎమ్మెల్యే ను కాదని,నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ను అని ఉదర భావంతో చెప్పడం జరిగిందనీ,బీసీ మహిళ పైన ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం అని మాట్లాడం జరిగిందని,చెక్ పవర్ రద్దు అయిన సర్పంచ్ ఎవరైనా ఉన్నారంటే అది మీరే అని,మీ పైన స్వయాన మీ వైఎస్ చైర్మెన్ ఏ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందనీ,లక్ష్మణ్ కుమార్ ఫ్యామిలి మెంబర్ పైన యువకులను రెచ్చగొట్టి దాడికి పాల్పడింది మీ పార్టీకి చెందిన వాళ్లు కాదా అని,బోలీ చెరువు వద్ద రత్నాకర్ రావు ఫిల్టర్ బెడ్ ను ఏర్పాటు చేస్తే దాని నుండి పైప్ లైన్ వేస్తే అది మొత్తం మీ పార్టీ వాళ్ళే చేసారు అన్న విధంగా మాట్లాడుతున్నారని,ఆ పైప్ లైన్ కూడా సరిగా లేదనీ,మేము మళ్ళీ నూతనంగా పైప్ లైన్ వేయించడం జరుగుతుందనీ,టి యఫ్ డీ సీ చైర్మెన్ తో మా ఎమ్మెల్యే మాట్లాడితే ఆ నిధులు మంజూరు కావడం జరిగిందనీ,కేవలం ఓట్లు దన్నుకుందామన్న ఉద్దేశంతో ఇలాంటి ఆరోపణలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగా విత్తనాలపై 50 శాతం సబ్సిడీ

### - ఏఆర్ఎస్కే, డీసీఎంఎస్ కేంద్రాల్లో స్టాక్ సిద్ధం

రామగిరి, మే 20 (ప్రజాజ్యోతి) :
రామగిరి మండలంలో జీలుగా విత్తనాలు రైతులకు 50



శాతం సబ్సిడీపై అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఏఆర్ఎస్కే బేగంపేటలో 95 క్వింటాళ్లు, డీసీఎంఎస్ కల్వచర్లలో 70 క్వింటాళ్లు, డీసీఎంఎస్ సుందిళ్లలో 85 క్వింటాళ్ల జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో బ్యాగ్ 30 కిలోలుగా ఉండగా, సబ్సిడీ ధర కింద రైతులు ఒక్కో బ్యాగ్‌కు రూ.2137.5 చెల్లించాల్సి ఉంటుంది. రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు వంటి అవసరమైన డాక్యుమెంట్లతో విక్రయ కేంద్రాల్లో పర్మిట్ పొందాక విత్తనాలను తీసుకోవచ్చని శ్రీకాంత్ వివరించారు. జీలుగా విత్తనాల వాడకం వల్ల పచ్చిరొట్టె ఎరువుల ప్రయోజనాలు లభిస్తాయని, భూమి సారవంతత పెరిగి సేంద్రియ కర్బన శాతం మెరుగవుతుందని, అలాగే నీటి నిల్వ శాతం పెరిగి అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. అంతేగాక, జీలుగా వాడకం వల్ల నత్రజని మొక్కలకు అందుబాటులో ఉండి, యూరియా వినియోగం తగ్గుతుందని, దాంతో పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని సూచించారు. మరింత సమాచారం కోసం రైతులు తమ ప్రాంత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## హిందూ ఏక్తాయాత్ర విజయవంతం చేయండి

జమ్మికుంట, మే20( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ లో మే22న హిందూఐక్యత కోసం నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ కోరారు. జమ్మికుంట పట్టణంలో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిర్వహించే యాత్రలో కేరళ కళాబృందాలు, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు. జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాలలో కార్యకర్తలు మరియు హిందూ బంధువులు అత్యధిక తరలిరావాలని ఆకుల రాజేందర్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి కోరారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

కరీంనగర్ బ్యూరో, మే 20, (ప్రజాజ్యోతి):
మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని



అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా సూచించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్లు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా, పుల్లయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

జమ్మికుంట, మే20( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట పట్టణంలోని ప్రైవేటు పంక్షన్ హాల్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. జమ్మికుంట మండల,టౌన్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి కరీంనగర్ జిల్లా పరిశీలకులు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ ,టిపిసిసి జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త విజయం సాధించే దిశగా పని చేయాలని కోరారు.. నూతన నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు పదవికి దరఖాస్తు లు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్,మండల,టౌన్ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## పోలీస్ డిపార్ట్మెంట్ కి అభినందనలు తెలిపిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సోమవారం ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన తిరంగా ర్యాలీలో కొన్ని అవాంఛనీయమైన సంఘటనలు జరగటం వలన పోలీస్ డిపార్ట్మెంట్ రెండు వర్గాల వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లడం జరిగింది. స్టేషన్లో రెండు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రశాంతమైన వాతావరణం తెచ్చారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా ఉండేటట్టు ఉండాలని ఇరువర్గాలకు చెప్పి పంపించడం జరిగింది . దీనికి గాను ఖమ్మం పోలీస్ డిపార్ట్మెంట్ కి అభినందనలు తెలిపారు.

## ముకుంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఫౌండర్ చెరుకూరి రాజి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంక్ దగ్గర మంగళవారం



ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చెరుకూరి రాజి ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరెల, పండ్లు,నిత్యవసర సరుకులు , పంపిణీ చేయడం జరిగింది. మానవత దృక్పథంతో పేదలకు, అభాగ్యులకు చేయూతనివ్వడం నేను ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో .నాకు ఈ జన్మలో ఈ సేవ సేవ చేస్తున్నాను. ఇలా సేవ చేయడంలో నాకు ఎంతో ఆనందం సంతోషం కలుగుతా ఉంటుంది. దేవుని ఆశీస్సులు ఉంటే ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని నేను కోరుకుంటున్నానని ఆమె అన్నారు.

## తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన సంగు శ్వేత

రఘునాథపాలెం: ప్రజా జ్యోతి

రఘునాథపాలెం మండల తహసీల్దారుగా ఎస్. శ్వేత బాధ్యతలను



చేపట్టారు. తహసీల్దార్ల బదిలీల సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో పని చేస్తున్న ఆమెను ఈ స్థానానికి కేటాయిం చారు. అలాగే ఇప్పటి వరకు ఈ స్థానంలో పని చేస్తున్న లూథర్ విల్సన్ను తిరుమలాయపాలెం మండలానికి బదిలీ చేశారు.
ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దారు శ్వేతకు కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నేలకొండపల్లి, మే 20 ప్రజా జ్యోతి:



ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మొత్తం 10 మంది ఇటీవల మృతి చెందారు. ఒక్కోక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, హనుమంతరావు, నల్లాని మల్లిఖార్జునావు, యం. వెంకన్న, కడియాల నరేష్, ఖాజామియా, ముత్తయ్య, మారగాని అంజయ్య, యడవల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

### ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్

సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి)

స్థానిక పట్టణం లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జే.వి.ఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన



సమావేశంలో సింగరేణి ఉద్యోగుల నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మంగళవారం డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా,కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని వినపత్రం సమర్పించారు.సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల ఉత్తర్వులు పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని ఇలాంటి ఉత్తర్వులపై ఉద్యోగులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారన్నారు.సింగరేణిలో ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవా అవసరమన్న నిబంధన , ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వడం,మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నిబంధనలు ఇతర అంశాలపై కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నాము అని తెలియజేశారు.136 సంవత్సరాల చరిత్రగా ఉన్నటువంటి సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగుల బదిలీలపై ఇటీవల విడుదల చేసిన సర్కులర్ లో నిబంధనలు కఠినంగా ఉన్నాయన్నారు.ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం,సంస్థ అభ్యున్నతి కోసం,సంస్థను లాభాల బాట దిశలో నడిపించే కార్మిక వర్గం కోసం ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఉద్యోగుల బదిలీలపై ఇటీవల వచ్చినటువంటి సర్క్యులర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు,బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్,బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు, రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి )బాలాజీ ( ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసి ) నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ ,జె.వి.ఆర్ సి.హెచ్.పి )జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్, ఐ.వి.రెడ్డి,నాయకులు మురళి,తిరుమల రావు, సందీప్,దాసరి శ్రీనివాస్, రషీద్,కిషన్ రావు, కొమరయ్య మురళ,బాలకృష్ణ ,మురళి , కిషన్ రావు,పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్,శ్రీధర్, రమేష్, చెరుకు రాజు, నరేందర్,గాలి వెంకటేశ్వర్లు, మోసిన్,చాంద్,కాజా, కొమురయ్య ,సదానందం, హరికుమార్ ,తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కు హాజరు తప్పని సరి.

### శిక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు జిల్లాలో 2,500 మంది ఉపాధ్యాయలకు శిక్షణ జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ,

నేలకొండపల్లి, మే 20 ప్రజా జ్యోతి :

ఉపాధ్యాయుల కు నిర్వహిస్తున్న శిక్షణ కు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఐదు రోజుల పాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని అన్నారు. శిక్షణ పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని..వివరణ సంతృప్తికరంగా లేకుంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 2,500 మంది " ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు వివిధ అంశాల పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్ధులకు నాణ్యమైన విద్య ను అందించేందుకు శిక్షణ లో పలు అంశాలను వివరించనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలలో సబ్జెక్టులో మెళుకువలు



అర్ధమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. చదువు కంటే ముందు లి వినయం... విదేయుత, క్రమ శిక్షణ ను విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పై విశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులు కార్యచరణ ను రూపొందించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమిష్టిగా టీమ్ వర్క్ చేసుకుని విజన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బడి బాట లో విద్యార్థులను చేర్పించేందుకు ముందుగా తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, రిసోర్స్ పర్సన్' ఇటిక్యాల సురేష్. వివిధ ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు టి.వెంగళరావు, టి.గురవయ్య, కె.గోవిందరావు, మేరే వీరబాబు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి
- రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు
- విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేదీ, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు.విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు,



రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు.జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు.మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జెకె ఓసి కార్మికుల బదిలీలను నిలిపివేయాలి

ఇల్లందు, మే 20, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె ఓసిలో పని చేస్తున్న కార్మికుల బదిలీలను నిలిపివేయాలని టీబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఒకవైపు ఇల్లందును కాపాడుతామని చెబుతూ, మరోవైపు కార్మికులను బదిలీలను ఆపుతామని చెప్పి గెలిచిన సంఘాలు



కార్మికులను బదిలీలు చేస్తుంటే అపకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. పూసపల్లి ఓసికిఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ వచ్చినప్పటికీ, కొత్త ఓసి వల్ల తమకు భవిష్యత్ ఉంటుందని, ఇక బదిలీలు ఉండవని భావించిన వారికి నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన సంఘాలు, నాయకులు ఒక్క కార్మికుడిని ఇల్లందు నుంచి బదిలీలు కానివ్వమని పేర్కొనడంతో వారు భరోసాగా ఉన్నారని, యాజమాన్యం మాత్రం డిప్యూటేషన్ వంకతో వంద కిలోమీటర్ల వరకు పంపడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం అవుతున్న తరుణంలో ఇలా బదిలీలు చేయడం ఎంతవరకు న్యాయమని కార్మికులు వాపోతున్నారన్నారు. కొంతమంది సీనియర్ కార్మికులు మాకు బదిలీలు కావాలని అడుగుతున్నా వారిని పక్కన పెట్టి డిప్యూటేషన్ ఇవ్వడమేమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. సీనియారిటీని కాదని ప్రొటెక్టెడ్ వర్క్ మెన్ అని కొంతమంది జూనియర్ కార్మికులను అప్పటికప్పుడు జియం స్ట్రక్చర్ కమిటీలో పేర్లు పెట్టించి వారిని ఆపే ప్రయత్నం కార్మిక ద్రోహమేనని, ఇది కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసినట్లే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు సింగరేణి చైర్మన్ పారదర్శకంగా బదిలీలు చేయాలని చెబుతున్నప్పటికి కొందరి బదిలీలు నిలుపుదల చేసేందుకు అడ్డదారుల్లో కార్మికసంఘాలు ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని, దీనిని టిబిజీకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రొటెక్టెడ్ వర్క్మెన్ కు కూడా కొన్ని గైడ్ లైన్స్ ఉన్నాయని, వాటిని పాటించాలని లేదంటే కార్మికుల పక్షాన ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. బదిలీలలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాల్సిన బాధ్యత ఏరియా అధికారులపై ఉందని, అవినీతికి ఆస్కారం లేకుండా ఏరియా గౌరవాన్ని కాపాడాలని కోరారు.

## కార్మికుల శ్రమ దోపిడిని బడా పారిశ్రామిక సంస్థల కు దోచి పెడుతున్న మోడి ప్రభుత్వం

ఇల్లందు, మే 20, ప్రజాజ్యోతి:

కార్మికుల శ్రమ దోపిడిని బడా పారిశ్రామిక సంస్థలకు మోదీ ప్రభుత్వం దోచి పెడుతుందని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఐఎన్టియుసి నాయకుడు భుక్యా నాగేశ్వరరావు, ఐఎఫ్టియు నేత




భయ్యా వరప్రసాద్, సిఐటియు నేత సిరాజ్ అహ్మద్ టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు మహ్మద్ జాఫర్ హుస్సేన్ లు ఆరోపించారు. మంగళవారం ఇల్లందులో అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి సింగరేణి జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రొటెస్ట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఈ నెల 20న జరుపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు బదులుగా జెకె ఓసి, కేఓసి, ఏరియా వర్క్ షాప్, ఎస్ అండ్ పీసీ, సిహెచ్పిలలో కార్మికుల నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రొటెస్ట్ డే నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా మార్చిందని, దీని వల్ల ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు హరించిపోతాయన్నారు. కార్మిక చట్టాల మార్పు వల్ల సింగరేణికి నూతన గనులు రావడం లేదని, పని గంటలు పెంచే అవకాశం ఉందని, సమ్మె చేసే హక్కు ఉండదని, 4 లేబర్ కోడ్ ల వల్ల ఉన్న హక్కులు పోతాయని పేర్కొన్నారు. సింగరేణిలో కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, యుగేందర్, జక్కుల శ్రీనివాస్, అజ్మీరా కిషోర్, బాలు కుమార్, కొసూరి సత్యనారాయణ, మోహన్ రావు, బట్టు రవి, మేకల చంద్రశేఖర్, కాపు కృష్ణ, బొల్లేద్దుల శ్రీనివాస్, పైడి రాజు, టి బాలు, హుస్సేన్, పాపారావు, బొల్లమల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత

ఇల్లందు, మే 20, ప్రజాజ్యోతి:

ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ కార్మికుల వారసులకు మంగళవారం జియం కార్యాలయంలో ఏరియా జియం వీసం. కృష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని, అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందన్నారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సింగరేణి లో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులు, కుటుంబాన్ని పోషించాలని సూచించారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గనిలో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ప్రాతినిధ్య సంఘ నాయకుడు యాదగిరి, అధికారుల సంఘం నాయకుడు ముస్తఫా, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం కమిషన్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీ-సులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీ-సులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ-సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-నాట్లు- ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ-సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ-సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

విషయంలోనూ విచారణను నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డీల్ కుదరడం వల్లే ఈ విచారణలను పక్కదోవ పట్టిస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కొన్ని వేల కోట్లు- ఖర్చు చేసి



కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేశారని ప్రభాకర్ అన్నారు. సాగునీరు ఇచ్చే సమయానికి ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. దళారులకు ధాన్యం వదిలిపెట్టడంతో ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. ధాన్యం కొనేవారు లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం కేంద్రాలను మండల స్థాయిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. బీర్లు, భూములు అమ్ముతున్న ప్రభుత్వం తాజాగా రాష్ట్రమంతా అందాల భామలను తిప్పుతోందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎంపిక రొటీన్ ప్రాసెస్‌లో జరుగుతుందని తెలిపారు. త్వరలో అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

# విచారణకు రండి

మొదటిపేజీ తరువాయి..

ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో



ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగించింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు-
సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కొంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు- చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో భాగంగా ధరణి స్థానంలో భూభారతి రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

మొదటిపేజీ తరువాయి..

శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని, అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని, సూచించారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్ మానసరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్టు- కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్ లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాధులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలివెళ్తాయని వెల్లడించింది. యాత్రకోసం దరఖాస్తులను ÷ఖపా.గు. లో సమర్పించ వచ్చని కంప్యూటర్ జనరేటెడ్ విధాపం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా -కై-లాస్ పర్వతం, మానసరోవర్ సరస్సు యాత్ర 2020 లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గత ఏడాది రష్యాలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ- అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

మొదటిపేజీ తరువాయి..

బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు.

## కాళేశ్వరంలో అవినీతి వెలికితీసే పనిలో కమిషన్

మొదటిపేజీ తరువాయి..

అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు- మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగిందని నిలదీశారు.మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా.. కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని.బిజెపి పార్టీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి అంటే. భారతీయ జనతా పార్టీ కాదని.. అది బూతు జనతా పార్టీ అని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా వాళ్లకు సిగ్గు, లజ్జ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. 'బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నల్లికుట్లోడి లాగ కనిపిస్తాడు.. కానీ ఇంత నీచపు సోషల్ మీడియా నడిపిస్తున్నాడు. వాళ్ల మీద కేసు పెడదామంటే ఒక్కరికి కూడా మోహం ఉండదు. నా పాత వీడియోలు తీసుకొచ్చి బుద్ధి లేకుండా ట్రోల్ చేస్తుందని దుయ్యబట్టారు. ప్రపంచంలో మూడు జెండర్స్ ఉన్నాయని.. బిజెపి వాళ్ళు ఏ జెండరో తేల్చుకోవాలని చురకలంటించారు. మీలాంటి బూతు భాష వాడే జాతి.. ఈ భూమి మీద ఎక్కడ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు.




## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

న్యూఢిల్లీ,మే20(ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967